Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 171 Issue No : 171 | మంగళవారం Tuesday | జూన్ 2, 2026 2 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ : రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికలకు సంబంధించిన ఇసి నోటిఫికేషన్ విడుదల చేసింది. పది రాష్ట్రాల్లోని 24 స్థానాల భర్తీ కోసం ఎన్నికలు జరగనున్నాయి.

2 పేజీలో..



## మయన్మార్ అధ్యక్షుడితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన అధికారిక నివాసం హైదరాబాద్ హౌస్‌లో సోమవారం మయన్మార్ అధ్యక్షుడు యూ మిన్ ఆంగ్ హ్లాయింగ్‌ను కలిశారు.

2 పేజీలో..

## రక్షణ కంపెనీలో భారీ పేలుడు

» ఐదుగురు మృతి

దక్షిణ కొరియా :

దక్షిణ కొరియాలోని రక్షణ కంపెనీలో సోమవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..




దక్షిణ కొరియాలో డేజియోన్ నగరంలో హన్వా ఏరోస్పేస్ నిర్వహిస్తున్న కంపెనీలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. అయితే అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలు వెల్లడికాలేదని అధికారులు వెల్లడించారు. అయితే ఆ ప్రాంతం ప్రభుత్వం నియమించిన భద్రతా కేంద్రమని అత్యవసర సేవల అధికారి యూన్ సియోంగ్-సు మీడియాకు వెల్లడించారు.

2 పేజీలో..

# సమాచార శాఖ.. సమాచార శాఖ..




» ఎన్టీఆర్ జిల్లా సమాచార శాఖ లో ఏం జరుగుతోంది...! » పదవి వ్యామోహం తీరకపోతే...

» పదవి విరమణ చేసిన బాధ్యతలు అప్పగింత చేయరా... » ఇది అహంకారమా... అదికార ధిక్కారమా... » పునర్నియామకం కోసం వస్తుందని.. » ప్రభుత్వ ఉత్తర్వులనే ధిక్కారం చేయొచ్చా... » ముఖ్యమంత్రి సామజిక వర్గం,బంధుత్వం ఉంటే ఇలానేనా.. » చంద్రబాబు చూపిన మార్గం ఇదేనా.. » ఆయన అధర్మం చేయమని చెప్పారా.. » కులబలం తో ఉద్యోగ కాలం మొత్తం ఓకే చోటనే.. » అక్రిడేషన్ కార్డులలో అన్నీ అవకతవకలే.. » మాజీ ఉద్యోగి అయినా పెత్తనం ఆయనదే.. » ఇదే ధర్మం అందరి పట్ల ఉంటుందా.. » ఒక నేరగాడు పిర్యాదు చేస్తే ఆఘమేఘాల మీద స్పందించడం... » ఒక జర్నలిస్ట్ పై ఆరోపణలు వస్తే ఇక అంతే... » ఒక ఉద్యోగి ఎన్ని తప్పులు చేసినా తప్పు కాదా... » ఏది స్వధర్మం... ఏది అధర్మం.. » ఎన్టీఆర్ జిల్లా సమాచార శాఖ లో ఎన్ని వింతలో.. » ఈ సమాచార శాఖ తీరు చూడతరమా... » ఆర్జేడీగారు ఇది అన్యాయమో న్యాయమో చూడరా...?

(రామమోహన్ రెడ్డి)

"తప్పులెన్నువారు తండోప తండంబు .. లుర్విజనులకెల్ల నుండు దప్పు తప్పులెన్నువారు తమతప్పులెరుగరు.. విశ్వదాభిరామ వినురవేమ."

ఎదుటివారిలో తప్పులు చూసేవారు, చెప్పేవారు ఎంతోమంది ఉన్నారు. ఈ భూమిమీద పుట్టిన ప్రతి మనిషీ ఎదో ఒక తప్పు ఎప్పుడో ఒకప్పుడు చేస్తూనే ఉంటాడు. "నీది తప్పు, మార్చుకో" అని ఎదుటివారికి చెప్తూ ఉండేవారు తమ తప్పు ఏమిటో, తాము ఏమి మార్చుకోవాలో అని అసలు ఆలోచించరు.

2 పేజీలో..

అని వేమన ఆనాడే చెప్పియున్నారు.ఇలానే ఇప్పుడు ఇక్కడ చెప్పాల్సిన సందర్భం వచ్చింది. ఏల ననగా జీవితంలో ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ప్రస్థానం లో ఒకరోజు తన బాధ్యతల నుండి తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అది ఈ సమాజంలో జరిగే నిరంతర ప్రక్రియ. కానీ అందుకు భిన్నంగా తాము అనుకున్నదే జరగడం కోసం విశ్వామిత్రుడు ఆనాడు సృష్టికి ప్రతి సృష్టి చేస్తానని త్రిశంకు స్వర్గం సృష్టించి ఎటు కాకుండా పోయిన చందాన ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా లో ఫోటో గ్రాఫర్ గా ఉద్యోగ ప్రస్థానం మొదలు పెట్టి ఎప్రిల్ 30వ తేదీన ఆడియో వీడియో విజువల్ సూపరవైజర్ గా ఉద్యోగ పదవీవిరమణ చేసిన వేమూరి వెంకట ప్రసాద్ తన ఉద్యోగ ప్రస్తానం ముగిసిన కూడా ఆయన ఛార్జ్ అప్పగించాలని ఆ శాఖ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. అయినా అవేమి లెక్క చేయక తనకు తన సామాజిక వర్గ బలము,,ఉద్యోగ సంఘ నాయకుల సపోర్ట్ తో ఏదయితే పదవీ విరమణ చేసాడో అదే పదవి తిరిగి వస్తుందనే ధీమాతో ఇంత అహం తో కూడుకున్న ధిక్కారం తో ఒక ఉద్యోగి ప్రవర్తన ఉందంటే దీనిని ఎలా పరిగణలోకి తీసుకోవాలన్న సమాలోచనలు ఆ శాఖ ఉద్యోగ వర్గాల్లో జరుగుతున్నాయి.

## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

### రైల్వే జోన్ కల సాకారమయ్యింది

» రైల్వేజోన్ రాకతో ఉత్తరాంధ్రకు మహర్దశ

» ఇచ్ఛాపురం సంబరాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాకుళం :

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక.. రైల్వే జోన్ సాకారమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే దక్షిణ కోస్తా రైల్వే అని తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జోన్ ఏర్పాటుతో లక్షలమంది ప్రయాణికులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైల్వేను అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతోనే కృషి చేసినట్లు చెప్పారు.



- మిగతా 2లో..



## న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలను స్వీకరించిన తేళ్ల కస్తూరి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ :

ఒంగోలు జోన్-3 ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న తేళ్ల కస్తూరి సోమవారం సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారి గా బాధ్యతలు స్వీకరించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో అడిషనల్ డైరెక్టర్ (ఇంచార్జ్) గా విధులు నిర్వహిస్తూ, న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఏపీఐసీ) ప్రత్యేక అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన పి. కిరణ్ కుమార్ ఈ నెల 31 న పదవీ విరమణ చేసిన నేపథ్యంలో తేళ్ల కస్తూరి కి బాధ్యతలు అప్పగించారు. ఏపీఐసీ ప్రత్యేక అధికారి బాధ్యతలను ఒంగోలు జోన్-3 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు తేళ్ల కస్తూరికి

- మిగతా 2లో..

## సంక్షేమంలో ప్రజా ప్రభుత్వానికి సాటి లేదు

### కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

» నంద్యాలలో వైఎస్ విగ్రహం ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే
» విద్వేషాలు రగిల్చేలా వైసీపీ వివాదాలు సృష్టిస్తోంది
» కూటమి వచ్చినప్పటి నుంచి రూ.65,887 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ
» పీఎం సేతు ద్వారా ఏపీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
» విశాఖ రైల్వే జోన్ తో రాష్ట్ర ప్రజల కల సాకారం
» తుని పేదల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు





ప్రజాభూమి ప్రతినిధి,తుని :

"కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకం కలిగిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా వైసీపీ కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతోందని సీఎం అన్నారు. ఈ అంశాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనల్ని ప్రస్తావిస్తూ వైసీపీ నేతల డ్రామాలను ఎండగట్టారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజా వేదిక సభకు హాజరై ప్రసంగించిన సీఎం వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందు ఉంచారు. ఆ పార్టీ నేతలు ఫ్రస్టేషన్ తో ప్రతీ అంశాన్నీ వివాదం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."

గత పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నాం. వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగిస్తోంది. సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు కుతంత్రాలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని హత్యచేసి తొలుత గుండెపోటు అన్నారు. గొడ్డలితో నరికి చంపి డ్రామాలు ఆడారు. ఒక్క ఛాన్స్ అని మోసం చేసి కోడికత్తి,

2 లో




## జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు

» రెండున్నర లక్షల మందిని భాగస్వాములను చేస్తాం

» వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీలో జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ సారి 2.5 లక్షల మందిని యోగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలని, వెస్టర్న్ బైపాస్‌లో 25 వేల మందితో యోగా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పొదుపు చర్యల్లో భాగంగా 30 రోజుల నుంచి 15 రోజులకు కుదించినట్లు తెలిపారు. జూన్ 21న ప్రధాన యోగా కార్యక్రమం వెస్టర్న్ బైపాస్ రోడ్డుపై నిర్వహించాలనే దానిపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

2 పేజీలో..



## టెట్ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల

### జూన్ 16 నుంచి జూన్ 22 వరకు పరీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2026 షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 16 నుంచి జూన్ 22 వరకు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2 గంటల నుంచి 4:30 గంటల వరకు ఉంటుంది. పరీక్షలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. పేపర్-1, పేపర్-2 పరీక్షల తేదీలతో పాటు ఉత్తీర్ణత ప్రమాణాలను కూడా అధికారులు వెల్లడించారు. దీంతో పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ ప్రణాళికలను మరింత మెరుగ్గా రూపొందించుకునే అవకాశం లభించింది.

2 లో..

ప్రజాభూమి
మంగళవారం, జూన్ 2, 2026


## సంపాదకీయం

# తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పలపాలయ్యింది. లక్షల కోట్లు అప్పలు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పలు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రవైటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఆ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ది పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం,

జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్

రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా

చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్‌ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

# సంక్షేమంలో ప్రజా ప్రభుత్వానికి సాటి లేదు

గులకరాయి నాటకాలు వేశారు.

ఇటీవల జరిగిన కొన్ని ఘటనల్ని ప్రజలు తెలుసుకోవాలి. పాలన వైకుంఠపాళి కాకూడదన్నదే మా విజ్ఞప్తి. గత పాలకులు ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే 241 కోర్టు కేసులు పరిష్కరించాకే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఎగ్గొట్టారు. మేం వచ్చాకే జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అత్యంత పటిష్టంగా టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాం. కంప్యూటర్ సిస్టమ్ ద్వారా ఎంపిక ప్రక్రియ జరిగింది. 40 వేల ప్రశ్నలు, 25 రకాల ప్రశ్నాపత్రాలతో ఎక్కడా అక్రమాలు జరగకుండా భర్తీ ప్రక్రియ నిర్వహించాం. ఫ్రస్టేషన్ లో ఉన్న వైసీపీ దీనిని కూడా వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని ఆలోచన చేసింది. సమాజంలో అశాంతిని రేపాలని ప్రయత్నాలు జరిగాయి. జాగ్రత్తగా ఉండబట్టే గట్టిగా సమాధానం ఇవ్వగలిగాం. పరామర్శలకు వెళ్తూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లోకి విసిరేసి పోయారు. కడపకు చెందిన ఓ పాస్టర్ ను పంపి హత్యాయత్నం అంటూ డ్రామాలు ఆడారు. దానిని మా పార్టీ పై నెట్టేందుకు ప్రయత్నించారు. పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి మోటారు సైకిల్ నడుపుతూ ప్రమాదంలో చనిపోతే దానిని కూడా మాకు అంటగట్టాలని ప్రయత్నాలు జరిగాయి. సీసీ కెమెరాల సాయంతో ఈ కుట్రలను బట్టబయలు చేయగలిగాం. తిరుమలలోని కౌస్తుభం గెస్ట్ హౌస్ దగ్గర సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లను పారేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నం చేశారు. సాక్షాత్తూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని అప్రతిష్ట పాల్జేసేందుకు ప్రయత్నం చేసిన వారిని ఏమనాలి. వారిది వేరే మతం కావొచ్చు. దానికి మేం తప్పు పట్టటం లేదు. కానీ కుట్రలతో హిందూ దేవాలయాలపై దాడులు, అపవిత్రం చేసే కుట్రలు సరికాదని హెచ్చరిస్తున్నాను. కడపలో పెద్ద దస్తగిరిని వైసీపీ వారే ఆస్తుల వివాదంలో హత్యచేసి టీడీపీ వారిపై నెట్టేందుకు ప్రయత్నం చేశారు. నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే. వైసీపీ వాళ్లే ధ్వంసం చేశారు కాబట్టే సాక్షి పత్రికలో ఆ వార్తే రాయలేదు. కాకినాడలోనే వైసీపీ ఎమ్మెల్సీ దళితుడైన డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. కానీ వైసీపీ ఆ ఎమ్మెల్సీకి సన్మానాలు చేసింది. రాజకీయ పార్టీగా ఈ తప్పిదాలు సరిచేసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారు. కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నవారి ఆటలు సాగనీయం. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

**రెండేళ్ల క్రితం విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి :** "విధ్వంసం నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా జూన్ 4 తేదీ చరిత్రలో నిలిచిపోతుంది. గత పాలన అంతా విధ్వంసకర పాలన, బహిరంగంగా నవ్వాలని అనుకున్నా ప్రజలంతా భయపడే పరిస్థితి. ప్రజలు వెళ్లి పోకుండా కందకాలు తవ్వి, ఫెన్సింగ్ లు వేసి మరీ సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. దానికి నిదర్శనం పింఛన్ల పెంపు. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలు ఉన్నా... పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4 వేలు చేశాం. దివ్యాంగులకు రూ.6,000 చేశాం. హెల్త్ పెన్షన్లు రూ.10 వేలకు, రూ.15 వేలకు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో అందించాం. ఏడాదికి దాదాపు రూ.32 వేల కోట్లు ఈ ఒక్క పథకానికే ఖర్చు పెడుతున్నాం. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో, ఇంత ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వడం లేదు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం ఉంటుంది తప్ప ప్రజలను కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకునే పరిస్థితి ఉండదు. అందుకే ప్రతీ నెలా 1 తేదీన ప్రజలను నేరుగా కలుసుకుని పెన్షన్లు అందిస్తున్నాం. రాష్ట్రంలో 62.34 లక్షల మందికి, రూ.2,729 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. ఈనెల కొత్తగా మరో 5,606 మందికి రూ.2.24 కోట్లు స్పౌజ్ పెన్షన్ల కోసం మంజూరు చేశాం రాష్ట్రంలో చాలా మంది పేద కుటుంబాలకు 2-4 సంక్షేమ పథకాలు అందుతున్నాయి. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్ సేవలో, మత్స్యకారుల సేవలో ఇలా వేర్వేరు పథకాలు వస్తున్నాయి. ఈ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించేలా చర్యలు చేపట్టాం. 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు కూడా మన యువతకు వస్తాయి. మన రాష్ట్ర యువత ఎవరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా పరిశ్రమలు తెస్తున్నాం. కాకినాడ సమీపంలో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమను రూ.80 వేల కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది. తుని పక్కనే అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఓ స్టీల్ సిటీని ఏర్పాటు చేస్తోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం. పీఎం సేతు కింద యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. ఏడాదికి 25 వేల మంది యువతకు శిక్షణను పీఎం సేతు కింద ఇస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర సహకారంతో తిరిగి పునరుద్ధరించాం. అలాగే విశాఖ రైల్వే జోన్ కల కూడా సాకారమైంది." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఏపీ :**

"పేదలకు విద్య, వైద్యంలో అత్యంత నాణ్యమైన సేవలు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్య కోసం పాఠశాలల్లో సంస్కరణలు తీసుకువచ్చాం. పాఠ్యాంశాలు మారుతున్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులు చేయకుండా యూనివర్సల్ హెల్త్ పాలసీ కూడా తీసుకువస్తున్నాం. సంజీవని పేరిట వ్యక్తిగత ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించి పర్యవేక్షిస్తాం. మెరుగైన జీవితాన్ని ప్రజలకు అందించేలా ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో సంజీవని అమలు చేస్తాం. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేలా ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది కూడా జూన్ లో యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా అమరావతిలో నిర్వహిస్తున్నాం. 14 రోజుల పాటు నిర్వహించే యోగాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిస్తున్నాను. వ్యాయామం, యోగా, మెడిటేషన్ లాంటివి చేస్తే మన ఆరోగ్యాన్ని మనమే పరిరక్షించుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతమై రాష్ట్రంగా తీర్చిదిద్దేలా 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించాం. ప్రజలకు అందించే ప్రతీ పౌర సేవా సక్రమంగా, నాణ్యంగా అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. శ్రీకాకుళం నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి వరకూ విశాఖ రీజియన్ గా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ అమరావతి రీజియన్ గా తిరుపతి కేంద్రంగా రాయలసీమ రీజియన్ ను అభివృద్ధి చేస్తున్నాం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడింది. ఈసారి ఎల్ నినో కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. దీనికి మనం అంతా సన్నద్ధం కావాలి. సమర్ధ నీటి నిర్వహణతో ముందుగానే కాలువలకు నీళ్లు ఇవ్వగలిగాం. 2027 గోదావరి పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది జూలై లోగా పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి విశాఖ వరకూ నీరు తీసుకెళ్తాం. మత్స్యకార మహిళలకు సీవీడ్ ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. మన మత్స్యకారులకు రూ.240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లు సబ్సిడీపై అందిస్తాం. అమినాబాద్ ఫిషింగ్ హార్బర్ కోసం రూ.80 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

**ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 :** కాకినాడ జిల్లాలో పౌరసేవలు సంతృప్తిగా అందించిన ప్రభుత్వ యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని సీఎం సూచించారు. పేదల సేవలో కార్యక్రమంలో పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నామని అన్నారు. బంగారు కుటుంబాల్లో విద్యాధికులుగా, ఆదాయం ఆర్జించే వ్యక్తులుగా మారాలన్నదే తన ఆకాంక్ష అని సీఎం వివరించారు. అనంతరం సభావేదిక వద్ద తన అభిమాని అయిన దివ్యాంగ యువకుడిని ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు. అతని భుజంపై చేయి వేసి ఫోటో దిగారు. ప్రభుత్వం తరపున ఆ దివ్యాంగ యువకుడికి సహకారం అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ను సీఎం ఆదేశించారు. ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు. తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయ ఉద్యాన పంటల సాగు మైక్రో న్యూట్రియంట్స్ తో పాటు ప్రకృతి సేద్యం దిశగా కృషి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఇంఛార్జి మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# సమాచార శాఖ...సమాచార శాఖ...

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ లేదా ప్రబుత్వ రంగ సంస్థలు, ప్రవేటు సంస్థలు ఒక ఉద్యోగి పనిని ప్రామాణికం చేసుకుని ఆ ఉద్యోగి సేవలు కొనసాగించాలని కోరుకోవడం సహజం. కానీ ఇక్కడ వివి ప్రసాద్ ను సమాచార శాఖ తిరిగి అతని సేవలను కొనసాగించాలని కోరుకుంటే ఉద్యోగ విరమణ రోజు కు ఒక రోజు ముందో వెనుకో ఉత్తర్వులు వచ్చేవి గా.కానీ ఇక్కడ అలా జరగలేదు. జిల్లా కలెక్టర్ ఇతని సేవలు కావాలని సిఫార్సు చేశారు.కానీ నిర్ణయం తీసుకోవాల్సినది ప్రబుత్వ పరిధిలో.అయితే రాజ్యాంగ ప్రకారం రాష్ట్ర ప్రబుత్వం నియమ నిబందనలు అనుసరించి ఏ ఉద్యోగి అయిన తన పదవి కాలం ముగిసిన తరువాత ఏదయితే బాద్యత ఉందొ అది పూర్తిగా పై అధికారులకు అప్పగిస్తేనే ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు ఇతర అలవెన్స్ లు మంజూరు కాబడతాయి కానీ ఇక్కడ వివి ప్రసాద్ తన రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన ఫించన్ ఇతర బెనిఫిట్స్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నే తన ఉద్యోగం మళ్ళీ తనకే కావాలని పట్టుబట్టడం ,ఇంకా అధికార గ్రూపులో కొనసాగుతూ గ్రూపు లో ఇతర సభ్యులను యాడ్ చేయడం చేస్తూ ఉన్న విషయాలు చూస్తుంటే ఇది సమాచార శాఖలోనే ఇలా జరుగుతుందా లేక ప్రభుత్వ విధానాలే ఇలా ఉన్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన లో అడ్మిస్ట్రేసన్ ఇలా దిగజారీ పోయిందా అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి. లేక పోతే పరిపాలన దక్షత లో ఎలాంటి రాజీలేని ఆయన పాలనలో ఎంత కుల బలం ఉంటే ప్రబుత్వ విధి విధానాలపై ఇంత నిర్లక్ష్యం ఉంటుందా అన్న భావన ఉద్యోగ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

ఇక పోతే నిరుద్యోగ సమస్య వెంటాడు ఉన్న నేపద్యంలో 33 సంవత్సరాలు ఒకే చోట బదిలీ అన్నది లేకుండా జిల్లాను వదిలి బైటికీ అడుగులు వేయకుండా ఆ శాఖకు మచ్చ తెచ్చే పనులు అనేకం చేసి సమాచార శాఖ పరువును గంగలో కలిపిరానే సాక్ష్యం బోలెడు ఉన్నాయి.

ప్రభుత్వం అక్రిడేషన్ విషయంలో ఒక జీవో విడుదల చేసింది కానీ ఆజీవో కె కొత్త అర్దాన్ని ఎన్టీఆర్ జిల్లా తెలిపింది. ఈ రాష్ట్రంలో కనిపించని కేవలం ఎన్టీఆర్ జిల్లా డైరెక్టరేట్ లో మాత్రమే అదికూడా హాజరు కోసం డిజిటల్ జిరాక్స్ ఇచ్చే పత్రికలను మీడియంలో చేర్చి ,ఈ జిల్లాలో పిఆర్జిఐ సర్టిఫికెట్ లేక పోయినా ,సంవత్సర వార్షిక నివేదికలు రాక మునుపే ఆయా పత్రికలకు పెద్ద పీట వేసి అయోచిత లబ్ది పొందారని అందరూ అనుకునేల సమాచార శాఖనే భ్రష్టు పట్టించారని రాష్ట్రం కోడై కూస్తుంటే అలాంటి అధికారి మళ్ళీ ఉద్యోగం లోకి తీసుకుని నిరుద్యోగ యువతీయువకుల పొట్ట కొట్టడం కాదా అని ప్రభుత్వాన్నీ ప్రశ్నిస్తున్నారు పేద యువతీయువకులు.

ఒక నేరగాడిగా ముద్ర వేసుకుని అనేక కేసుల్లో కోర్టుల్లో కేసులు నడుస్తూ జర్నలిస్ట్ ముసుగులో ఒక నియోజకవర్గ పరిధి దాటి బ్రతకలేని వాడు కొంతమంది జర్నలిస్టుల మీద, పత్రిక ల మీద నిరాదరణ ఆరోపణలు చేస్తూ పిర్యాదు చేస్తే అది వాస్తవమా కాదా అన్న నిర్దారించుకోకుండా విచారణ చేయకుండా చర్యలు తీసుకోడానికి ముందుకు వచ్చే ఈ సమాచార శాఖ అధికారులు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరు గాంచి, జర్నలిస్ట్ సంఘాల తరువున అక్రిడేషన్ కమిటీ లో స్థానం ఉండిన సీనియర్ పబ్లిషర్ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమాచార శాఖ డైరెక్టరేట్ వరకు ఫిర్యాదులు ఇచ్చి విచారణ చేయమని కోరెంత అవినీతి చేసారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి పట్ల ఈ ప్రభుత్వం అంత ప్రేమ చుపించాల్సిన అవసరం ఉందా అన్న ప్రశ్న తలేత్తుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఈ కార్యాలయంను ఇలా చేయడానికి మూలమైన గత ఆర్జేడీ నిర్లక్ష్యం, అసమర్థత, అవినీతి ఉన్నందున కొత్త ఆర్జేడీ అయిన ఎన్టీఆర్ జిల్లా కార్యాలయం పై పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు పబ్లిషర్స్ కోరుకుంటున్నారు.

## రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ఈ నెల 8తో నామినేషన్ల గడువు ముగియనుంది. ఈనెల 18న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్, ఫలితాలు వెలువడనున్నాయి. కాగా, ఎపి లో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల జరగనున్నాయి.

## మయన్మార్ అధ్యక్షుడితో ప్రధాని సమావేశం

ఇరుదేశాల మధ్య శాంతి, అభివృద్ధి, శ్రేయస్సు కోసం ఇరు నేతలు తమ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ శాఖామంత్రి ఎస్. జై శంకర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, మయన్మార్ అధ్యక్షుడు భారత్ పర్యటన ఇదే తొలిసారి. ప్రధాని ఆహ్వానం మేరకు ఆయన భారత్ పర్యటన మే 30-జూన్ 2 వరకు కొనసాగుతుంది.ల

## రక్షణ కంపెనీలో భారీ పేలుడు

కాగా, క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక వైద్యాధికారి కిమ్ జు- యోన్ తెలిపారు. భారీ పేలుడు వల్ల మృతదేహాలు ఛిద్రమయ్యాయి. దీంతో మృతదేహాలు ఎవరివని ఇంకా అధికారులు గుర్తించలేదని ఆమె వెల్లడించారు. హన్వా ఏరోస్పేస్ నుంచి భారీ పరిమాణంలో గల ప్రొపెల్లెంట్‌లను, ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణులను అభివృద్ధి చేస్తారని యోన్‌హాప్ వార్తా సంస్థ వెల్లడించింది.

## టెట్ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల

టీఎస్ టెట్ పరీక్ష మొత్తం 150 మార్కులకు నిర్వహిస్తారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. బీసీ అభ్యర్థులు 50 శాతం మార్కులు పొందాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధిస్తే అర్హత పొందుతారు.



## జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు

ఎన్టీఆర్ జిల్లాలో పోలీసులు, బీఆర్ అంబేద్కర్ కోనసీమలో రైతులు, కృష్ణా జిల్లాలో లారీ ఓనర్ల అసోషియేషన్ ద్వారా యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాది రెండున్నర లక్షల మందిని భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలిపారు. వెస్టర్న్ బైసాప్‌లో 25 వేల మందితో యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. 2020-25 వరకు మెంటల్ హెల్త్ విషయంలో సగటున 8 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని సత్యకుమార్ తెలిపారు. డయాబెటిక్స్, హైపర్ టెన్షన్‌ల కేసులు విపరీతంగా పెరగుతున్నాయన్నారు. అందుకే ఆధునిక జీవన విధానంలో ధ్యానం చాలా అవసరమన్నారు. జూన్ 1 నుంచి 30 వరకు యోగాకు సంబంధించి యూట్యూబ్ వీడియోలను 3 నిముషాల నుంచి గంట వరకు మంతెన సత్యనారాయణ రాజు తయారు చేసినట్లు తెలిపారు. యోగాను విద్యా కరిక్యులమ్‌లో కూడా చేర్చడం జరిగిందని... వేసవి కాలం తరువాత విద్యార్థుల్లో అవగాహన

కల్పిస్తామన్నారు. జూన్ 1 నుంచి జూన్ 20 వరకు యోగాలో వివిధ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ కోసం మీడియా కూడా సహకరించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జూన్ నెలను ఫిజికల్, మెంటల్ హెల్త్‌కు అంకితం చేసుకోవాలని యోగా, నేచరోపతి సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు పిలుపునిచ్చారు. 90 వీడియోలను ఒక్కొక్కటి 5 నిముషాల నిడివితో రెడీ చేసినట్లు తెలిపారు. 21 వ్యాధులకు సంబంధించి థెరపిటిక్ యోగా వీడియోలు 15 నిముషాలు ఉండేలా తయారు చేశామన్నారు. యోగా పట్ల ఉన్న అనుమానాలు, అపోహలు పోగొట్టేలా 50 వీడియోలు చేసినట్లు చెప్పారు. వీటిని డౌన్ లోడ్ చేసుకోవడానికి వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 8142404888 అనే వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పెడితే గూగుల్ లింక్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

'రైల్వే జోన్ కోసం పార్లమెంట్‌లో నిరంతరం మాట్లాడా. ఇచ్ఛాపురం బ్రిడ్జి సమస్యకు కూటమి ప్రభుత్వంలోనే పరిష్కారం లభిస్తుంది. బ్రిడ్జి మాత్రమే కాకుండా అండర్ బ్రిడ్జిపైనా దృష్టి సారిస్తాం. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను రూ.12 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. ఇచ్ఛాపురం అంటే మూలన ఉండేది కాదు.. ముఖ ద్వారం కాబోతోంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు అని రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖ జోన్ కోసం పార్లమెంట్‌లో అనేక పర్యాయాలు పోరాడానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రైల్వే జోన్ సాధన కోసం ఆ రోజుల్లో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో దీక్ష చేపట్టినట్లు గుర్తుచేశారు. నేడు కేంద్ర మంత్రిగా ఉండి దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి విశాఖపట్నం నుంచి పరిపాలన ప్రారంభమైందన్నారు. 'కొత్త రైల్వేజోన్ ద్వారా ఇక నుంచి మన సమస్యలను మనం తీర్చుకోగలం' అని తెలిపారు.



ఇచ్ఛాపురం మండలం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం ఏ.ఎస్ పేట వద్ద సౌత్ కోస్ట్ రైల్వేజోన్ స్వాగత బోర్డును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ అశోక్ సోమవారం ఆవిష్కరించారు. కొబ్బరికాయ కొట్టి, జోన్ ప్రారంభోత్సవానికి గుర్తుగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ.. 'గతంలో స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు కృషి చేశారు. 12 సంవత్సరాలుగా నా భుజాలపైన సమస్యను వేసుకొని పోరాడి రైల్వే జోన్‌ను సాధించా' అని చెప్పారు. ఈ సరికొత్త రైల్వే జోన్ ప్రారంభం నేపథ్యంలో తెలుగు ప్రజలకు, ఆంధ్ర రాష్ట్రానికి, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే బలమైన లీడర్ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు శ్రీకాకుళం జిల్లా ప్రజల తరఫున కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

### న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారిగా

## బాధ్యతలను స్వీకరించిన తేళ్ల కస్తూరి

మొదటి పేజీ తరువాయి

అప్పగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఉత్తర్వులు జారీ చేసారు.

సంచాలకులు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు తేళ్ల కస్తూరి న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారి, ఒంగోలు జోన్-3 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు తేళ్ల కస్తూరి సమాచార పౌర సంబంధాల సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

**సుదీర్ఘ సర్వీస్ ప్రస్థానం :** 21 డిసెంబర్ 2001 నాడు, ఏపీపీఎస్సీ ద్వారా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా రంగారెడ్డి జిల్లాలో నియమితులయ్యారు. తదనంతరం డిపిఆర్‌ఓగా హైదరాబాద్ జిల్లాలో ఆమె సేవలు అందించారు. అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రమోషన్ పొందిన తర్వాత ఉమ్మడి రాష్ట్ర పబ్లిసిటీ సెల్ లో బాధ్యతలు నిర్వహించి, ప్రధమ మహిళా సిపిఆర్‌ఓ టూ డిజిపిగా బాధ్యతలు చేపట్టి, సమర్థవంతంగా పనిచేశారు. అనంతరం ప్రధమ మహిళ సిపిఆర్‌ఓ టూ జిహెచ్‌ఎంసి గా సేవలందించారు. రాష్ట్ర విభజన అనంతరం తన మాతృ సంస్థ అయిన సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు కేటాయించబడి డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందారు. డిప్యూటీ డైరెక్టర్ గా పబ్లిసిటీ సెల్ నందు, మీడియా రిలేషన్స్ లో, అడ్మినిస్ట్రేషన్ లో తన సేవలు అందించారు. 2019 లో జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పొంది అడ్మినిస్ట్రేషన్, మీడియా రిలేషన్స్, ప్రింట్ మీడియా అడ్వర్టైజ్మెంట్ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఆర్జేడి -3 ఒంగోలుగా గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, మార్కాపురం జిల్లాల బాధ్యతలను ఆమె నిర్వహిస్తున్నారు. తన 24 ఏళ్ల సర్వీస్ లో దాదాపు 25 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల దగ్గర పనిచేసి ఉత్తమ అధికారిగా మన్ననలు పొందారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్..





# బాధ్యత నాదే :మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేసే బాధ్యతను నేను తీసుకుంటాను. సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా పింఛన్ అందకపోయినా, వెంటనే పరిష్కరించి న్యాయం చేస్తాం అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.సోమవారం ఉదయం మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 20వ డివిజన్ గిలకలదిండిలో మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను నేరుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో కొందరికి పింఛన్లు అందడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆశయం.. పేదలకు భరోసా మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడిన ముఖ్యాంశాలునియోజకవర్గంలో 30 వేల పింఛన్లు మచిలీపట్నం గ్రామీణ, పట్టణ ప్రాంతాలు కలిపి ప్రస్తుతం 30 వేల మంది అర్హులకు పింఛన్లు అందిస్తున్నాం. భర్త చనిపోయిన మహిళలకు మరుసటి నెలలోనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం.రూ. 60 వేల కోట్ల సంక్షేమం దేశంలో ఎక్కడా లేని విధంగా ఏటా రూ. 35 వేల కోట్లు, ఇప్పటివరకు దాదాపు రూ. 60 వేల కోట్లను కూటమి ప్రభుత్వం ఈ పేదరిక సేవల కార్యక్రమం కింద ఖర్చు చేసింది. సీఎం చంద్రబాబు నాయుడు సుమారు 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నారు.త్వరలోనే కొత్త పింఛన్లు ఆర్థిక పరిస్థితులను గమనంలోకి తీసుకుంటూ.. మిగిలిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు త్వరలోనే కొత్త పింఛన్లు అందించేందుకు దశలవారీగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోనున్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల వివరాలు:వృద్ధులు, వితంతువులకు రూ. 4,000దివ్యాంగులకు రూ. 6,000మూత్రపిండాల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 10,000 పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000సూపర్ సిక్స్ సక్సెస్.. ఈ నెలలోనే 'తల్లికి వందనం'ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు.తల్లికి వందనం పాఠశాలలు తెరుస్తున్న నేపథ్యంలో ఈ నెలలోనే రూ. 10,000 కోట్లను తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబోతున్నాం.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ 5 కిలోల రేషన్ బియ్యం, అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను అమలు చేస్తున్నాం.మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం: స్త్రీ శక్తి పథకం కింద మహిళలతో పాటు దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించామని, ఇందుకోసం కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు.ఇంటింటికీ ఒకటో తేదీనే పింఛన్ కొనకళ్ల నారాయణరావు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పింఛన్ల కోసం పేదలు ఇబ్బంది పడ్డారని, నేడు కూటమి ప్రభుత్వం నెల మొదటి తేదీనే ఉదయాన్నే ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తోందని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలను ఆదుకోవడమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యత అన్నారు.బాధితులకు మంత్రి భరోసా.. తక్షణ స్పందనకేసు 1: మంచం నుండి లేవలేని స్థితిలో ఉన్న చింతా వీర్రాజు (60) ఆర్థిక ఇబ్బందులను ఆయన సతీమణి మంత్రికి వివరించగా.. ప్రస్తుతం అందుతున్న రూ. 4000 పింఛన్‌ను రూ. 15,000కు పెంచేలా తగిన అర్జీ సమర్పించాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ధైర్యం చెప్పారు.కేసు 2: పక్షవాతంతో మాట పడిపోయిన తిరుమాని లక్ష్మణస్వామి (62) కి పింఛన్ మంజూరు చేయాలని బంధువులు కోరగా, మంత్రి తక్షణమే స్పందించి అర్జీ పెట్టుకుంటే వెంటనే పింఛన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మున్సిపల్ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి రాజేంద్రప్రసాద్, వార్డు సచివాలయ కార్యదర్శులు నవీన్, సీతారామయ్య, బలరామ కృష్ణ, స్థానిక నాయకులు ఇలియాస్ భాష, సుశీల, మత్స్యకార సంఘాల నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మంచానపడ్డ బాధితుడికి స్ఫూర్తి భరోసా

### రోడ్డు ప్రమాద క్షతగాత్రుడికి రూ. 10,000 ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ

### దాత కె. సాగర్ జన్మదినం సందర్భంగా మానవత్వం చాటుకున్న స్ఫూర్తి ఫౌండేషన్

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

ఆపదలో ఉన్నామంటూ పిలిస్తే చాలు.. నేనున్నానంటూ ముందుకొచ్చే స్ఫూర్తి ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో గాయపడి, కదలలేని స్థితిలో మంచానికే పరిమితమైన ఒక పేద కుటుంబానికి కొండంత అండగా నిలిచింది.కన్నీటి గాథ...మచిలీపట్నం బీచ్ సమీపంలోని జొన్నలవారి మోది గ్రామానికి చెందిన సిద్దిరెడ్డి వాసుదేవరావు గతంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన అనారోగ్యంతో, కదల్లేని స్థితిలో





మంచంపైనే కాలం వెళ్లదీస్తున్నారు. కుటుంబ పెద్ద దిక్కు ఇలా కావడంతో ఆ ఇల్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. వాసుదేవరావు దీనస్థితిని గమనించిన స్థానిక గ్రామస్తులు, ఈ విషయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.సాయం - ఒక చూపులోదాత కె. సాగర్ (హైదరాబాద్)ఫౌండేషన్ సాయం రూ. 5,000 నగదు చెక్కుమొత్తం సాయం విలువ రూ. 10,000 (నగదు + నిత్యావసర వస్తువులు)లబ్ధిదారుడు సిద్దిరెడ్డి వాసుదేవరావు (జొన్నలవారి మోది) పుట్టినరోజున.. వినూత్న సేవబాధితుడి పరిస్థితిపై స్ఫూర్తి ఫౌండేషన్ తక్షణమే స్పందించింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ దాత కె. సాగర్ జన్మదినాన్ని పురస్కరించుకుని.. వృథా ఖర్చులకు పోకుండా ఒక కుటుంబానికి ఆసరాగా నిలవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా బాధితుడు వాసుదేవరావు కుటుంబానికి నెలరోజులకు సరిపడా అత్యవసర నిత్యావసర వస్తువులను అందజేశారు. దాంతో పాటు ఫౌండేషన్ తరఫున రూ. 5,000 నగదు చెక్కును చేతికి అందించారు. దాత, ఫౌండేషన్ సంయుక్తంగా కలిపి మొత్తం రూ. 10,000 విలువైన సాయాన్ని బాధితుడికి అందజేసి అండగా నిలిచారు.గ్రామస్తుల అభినందనల జల్లుకష్టాల్లో ఉన్న కుటుంబాన్ని గుర్తించి, సకాలంలో స్పందించి పెద్ద మనసుతో ఆదుకున్న దాత కె. సాగర్‌కు, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులకు జొన్నలవారి మోది గ్రామస్తులు, స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.



# మనవరాలి పుట్టినరోజున రేడియో గిఫ్ట్

### ఆకాశవాణి 90 వసంతాల వేళ మచిలీపట్నం శ్రోత అపూర్వ ప్రయోగం

మచిలీపట్నం/ రూరల్ ప్రజా భూమి ప్రతినిధి

నేటి డిజిటల్ యుగంలో పిల్లల పుట్టినరోజులంటే స్మార్ట్‌ఫోన్లు, టాబ్‌లు, వీడియో గేమ్స్ బహుమతులుగా ఇవ్వ డం సాధారణం అయిపోయింది. కానీ, మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీ జొన్నలవారి మోడీ గ్రామానికి చెందిన చెందిన ప్రముఖ రేడియో శ్రోత కూనపరెడ్డి రమేష్ బాబు మాత్రం తన మనవరాలి పుట్టినరోజు సంద ర్భంగా ఎంతో వైవిధ్యంగా, ఒక వినూత్నమైన బహుమతిని అందజేశారు. ఒకప్పటి సమాచార విప్లవం, ఎన్నో తరాలను విజ్ఞానంతో ముంచెత్తిన ఒక రేడియోను ఆయన తన మనవరాలికి పుట్టినరోజు కానుకగా ఇచ్చి సరికొత్త ఆదర్శాన్ని చాటారు.సరిగ్గా ఆకాశవాణి (All India Radio) 90 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ శుభ తరుణంలో.. ఈ తరం పిల్లలకు రేడియో విలువను, దాని ప్రాధాన్యతను తెలియజెప్పాలనే సంకల్పంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.గత 90 ఏళ్ల ప్రస్థానం.. ముందు తరాల జ్ఞాపకంఈ సందర్భంగా రేడియో శ్రోత కూనపరెడ్డి రమేష్ బాబు మాట్లాడుతూ..గత 90 సంవత్సరాలుగా రేడియో ప్రపంచం ఎంతలా అభివృద్ధి చెందిందో మా ముందు తరం వారికి, మా తరం వారికి బాగా తెలుసు. ఒకప్పుడు వార్తలు తెలుసుకోవాలన్నా, సంగీతం వినాలన్నా, లోకజ్ఞానం పెంపొందించుకోవాలన్నా రేడియోనే ఏకైక మార్గం. అలాంటి అద్భుతమైన సాధనం గురించి, దాని ప్రాముఖ్యత గురించి ఈనాటి స్మార్ట్‌ఫోన్ తరం పిల్లలకు అసలు తెలియకపోవడం బాధాకరం. అందుకే, మా తరం అమ్మాయి వాళ్లు ఇప్పుడు మా మనవరాళ్లకు ఈ రేడియోను బహుమతిగా ఇచ్చేలా ప్రోత్సహించాం.పిల్లలకు రేడియో వినిపిద్దాం సరికొత్త నినాదంఆకాశవాణి 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సంద ర్భంగా, నేటి సమాజానికి రమేష్ బాబు ఒక పిలుపునిచ్చారు. స్మార్ట్‌ఫోన్ల రేడియేషన్, మితిమీరిన స్క్రీన్ టైమ్‌తో చిన్నతనంలోనే కంటి సమస్యలు కొని తెచ్చుకుంటున్న పిల్లలను కాపాడుకోవడానికి రేడియో ఒక మంచి ప్రత్యామ్నాయం కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పుట్టినరోజు వేడుక ద్వారా ఈ తరం వారికి తెలిసే విధంగా పిల్లలకు రేడియో వినిపిద్దాం అనే నినాదాన్ని ఆయన ముందుకు తెచ్చారు. రేడియోలో వచ్చే కథలు, బాలల కార్యక్రమాలు, వార్తలు, శాస్త్ర విజ్ఞాన విశేషాలు వినడం ద్వారా పిల్లల్లో ఏకాగ్రత, వినికిడి శక్తి, ఊహాశక్తి అద్భుతంగా పెరుగుతాయని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.సాంకేతికత ఎంత పెరిగినా పాత జ్ఞాపకాలలోని విలువలను, విజ్ఞానాన్ని సరికొత్త తరానికి అందించడంలో రేడియో పాత్ర అనన్యసామాన్యం. మనవరాలి పుట్టినరోజున రేడియోను గిఫ్ట్‌గా ఇచ్చి, సమా జానికి ఒక మంచి సందేశాన్ని అందించిన మచిలీపట్నం శ్రోత కూనపరెడ్డి రమేష్ బాబు అభినందనీయులు. నేటి తల్లిదండ్రులు కూడా పిల్లలను ఫోన్లకు దూరం చేసి, రేడియో వైపు మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏపీ ప్రజల దశాబ్దాల కల సాకారం..

## దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం పై మంత్రి దుర్గేష్ హర్షం!



### రాష్ట్ర రవాణా, పర్యాటక రంగాల్లో నూతన శకం.. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు!

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

విశాఖపట్నం కేంద్రంగా దేశంలోనే 18వ రైల్వే జోన్‌గా 'దక్షిణ కోస్తా రైల్వే జోన్' పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభం కావడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఒక మహోజ్వల కల నేటితో సాకారమైందని, ఇది రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రాత్మక రోజని ఆయన సోమవారం ఒక ప్రకటనలో అభివర్ణించారు. ఉత్తరాంధ్రతో పాటు సమగ్ర ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ఈ రైల్వే జోన్ ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అండదండలతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నిరంతర కృషి, పట్టుదల వల్లే ఈ రైల్వే జోన్ సాధ్యమైందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవ చూపడం వల్లే ఏపీ ప్రజల చిరకాల ఆకాంక్ష నేడు నెరవేరిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతగానో ఊతమిచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, మరియు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయు డుకి మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కొత్త రైల్వే జోన్ ఏర్పాటుతో రాష్ట్రంలో పర్యాటక, రవాణా రంగాలు ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతాయని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, విశాఖపట్నం డివిజన్లతో కూడిన ఈ జోన్ పరిధి అత్యంత బలోపేతంగా మారి, ప్రయాణికులకు, సరుకు రవాణాకు అత్యుత్తమ సేవలు అందుతాయన్నారు. ఈ కొత్త రైల్వే జోన్ రాకతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆర్థిక వృద్ధి జరగడమే కాకుండా, స్థానిక యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి స్పష్టం చేశారు.అన్ని వర్గాల ప్రజల కలలను నిజం చేస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి కూటమి ప్రభుత్వం ఇలాగే నిరంతరం శ్రమిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# ఒకటో తేదీనే పెన్షన్ల పండుగ.. అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి



పెదపట్నం పంచాయతీ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది గొల్లగూడెం పెదపట్నం, హరిజనవాడ పెదపట్నం, కొత్తూరు పెదపట్నం, పెద్ద కానూరు గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరిరావు వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లను అందజేశారు. నెల ఒకటో తేదీనే పెన్షన్లు అందుకోవడం పట్ల వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి రూ. 81,228 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజే తఈ పర్యటనలో భాగంగా ఒక మానవీయ ఘట్టం చోటుచేసుకుంది. 'ఇమ్యూన్ ట్రాంబోసైటోపీనియా' అనే తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్న బర్రె దుర్గ కుమారుడు సుబ్రమణ్యం వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 81,228/- ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్‌ను బాధిత కుటుంబానికి నేతలు అందజేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..ఆపద సమయంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఈ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అత్యంత అరుదైన వ్యాధితో బాధపడుతున్న పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి ఈ నిధులు మంజూరు చేయడం సంతోషకరం.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ విస్తృత పర్యటనలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలోమీనవల్లి నాగేశ్వరావుకొక్కిలిగడ్డ శ్రీనివాసరావుబసవని ఏడుకొండలుచెబోయిన సత్యనారాయణదాసి విజయ్ కుమార్కాంతారావు గడిదేసి రవివీరవల్లి శ్రీనివాసరావుతిరుమణి స్వామిదివి మహేష్‌పీత రాముబొమ్మిడి ఏడుకొండలు శేరు నరసింహారావుమరియు ఇతర కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ఎస్సీ వర్గాల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. మచిలీపట్నంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాల యాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయ పని తీరు, లబ్ధిదారులకు అందుతు న్న సేవలను పరిశీలించిన చైర్‌ప ర్సన్, అనం తరం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమా వేశం నిర్వహించారు.ఆదాయ వృద్ధి, రుణాల మంజూరుపై కీలక సమీక్షఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ వర్గాల ప్రగతికి సంబం ధించి పలు కీలక అంశాలపై చర్చించి, అధికారులకు దిశానిర్దేశం చేశారురుణాల రికవరీ & మంజూరు కార్పొరేషన్ పరిధిలోని రుణాల వసూళ్లు (రికవరీ), కొత్త సబ్సిడీ రుణాల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయడంపై సమీక్షించారు.భవిష్యత్ కార్యా చరణ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందే లా, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు.ఆదాయ వనరుల పెంపు ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి, దాని విస్తరణ మరియు తద్వారా కార్పొరేష న్‌కు చేకూరే ఆదాయ వృద్ధి అం శాలపై సుదీర్ఘంగా చర్చించి తగిన సూచనలు జారీ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులుఈ సమీక్షా సమావేశంలో ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో:1జి రమేష్ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్, మచిలీపట్నం, కృష్ణాజిల్లా)ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన ఇతర ముఖ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పెన్షన్ల పంపిణీతో వృద్ధులకు భరోసా
### -ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కూటమి ప్రభుత్వం ప్రతినెలా క్రమం తప్పకుండా సామాజిక పెన్షన్లు అందిస్తూ వృద్ధులకు ఆర్థిక భరోసా, దివ్యాంగులకు ధైర్యం కల్పిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి చంటి తెలిపారు. సోమవారం ఏలూరు 14వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి ఆంజనేయులు, మామిళ్లపల్లి పార్థసారధి, పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, షేక్ మీరా వల్లీ, గాది రాంబాబు, వీరంకి పండు, దారపు తేజ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ రైతు సంఘం ధర్నా



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం సాగు, విత్తనాలు, రుణాలపై స్పష్టమైన ప్రణాళికలు ప్రకటించలేదని విమర్శించారు. సాగునీటి కాలువల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మరమ్మతులు చేపట్టాలని, రైతులు, కౌలు రైతులకు రాయితీపై విత్తనాలు అందించాలని కోరారు. అలాగే పంట రుణాల మాఫీ, గిట్టుబాటు ధరలు, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీలు, మామిడి, కోకో తదితర పంటల కొనుగోలు, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, కౌలు రైతు సంఘం, సీపీఐ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులను
## అభినందించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందించారు. ఏలూరు జిల్లా పెదపాడు మండలం కలపర్రు గ్రామంలో వివిధ పాఠశాలలు విద్యను అభ్యసిస్తున్నటువంటి 21 మంది విద్యార్థినీ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సబ్బిత నరసింహమూర్తి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలపర్రు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించినందుకు మండల ఎంఈఓ, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కొంతసేపు ముచ్చటించి అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు.

## జూన్ 4 జరిగే వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### -మండల అధ్యక్షులు సత్యనారాయణ



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపు కోట

చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనకు నిరసనగా జూన్ 4 న చేయవలసిన నిరసన ర్యాలీ గురించి చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన జీలకర్రగూడెం గుంటుపల్లి పంచాయతీ లో కార్యక్రమం నిర్వహించారు. మండల వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్, గ్రామ పార్టీ అధ్యక్షులు సేవా శ్రీనివాసరావు ఎస్ ఆర్ ఆర్ చిన్న బాబు, మారంపూడి సత్యనారాయణ రావు, పెద్ది రాజు, మరిది శ్రీను, డీకే రమేష్, కే నాగరాజు దేవరపల్లి ధర్మారావు, వై రత్తయ్య, దోరేపల్లి రామ్మోహన్ రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులని అభిమానులను కార్యకర్తలను కలిసి నాలుగో తారీఖు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల అధ్యక్షులు ర్యాంకుల సత్యనారాయణ రావు పలు సూచనలు చేశారు.

## కూచిపూడి నాట్య వైభవంతో నాట్యనిలయం 11వ వార్షికోత్సవం





ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

శ్రీ దత్తాశ్రమంలో శ్రీపాద శ్రీవల్లభ కూచిపూడి నాట్యనిలయం 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. నాట్య గురువు మేదరమెట్ల శిరీష మాట్లాడుతూ కూచిపూడి నాట్య పితామహుడు శ్రీ సిద్ధేంద్ర యోగి జన్మదినాన్ని ప్రపంచ కూచిపూడి దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కూచిపూడి నాట్య ప్రతిష్ఠను కాపాడేందుకు అందరూ ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిథి ఆయుర్వేద వైద్యురాలు పి. శాంత కుమారి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథి యూటీఎఫ్ జిల్లా నాయకుడు షేక్ ముస్తఫా అలీ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు కళలను అభ్యసించడం ద్వారా సమగ్రాభివృద్ధి సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా కూర్మ స్నేహ, దండే చంద్రికలకు మెమోరియల్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఏడాది పాటు వారి నాట్య శిక్షణ, ప్రదర్శనలకు అయ్యే ఖర్చును నాట్యనిలయం భరిస్తుంది. పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, శిక్షణ పొందిన వారికి బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. అక్షర, గాయత్రి, హిమజ, ప్రణవి, ద్యుతి, ఆర్యాహి, వైష్ణవి, రుత్విక, యశిత కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్‌కి బొలెరో వాహనం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-పెదవేగి

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, సహకారంతో పెదవేగి మండలం గార్లమడుగు గ్రామంలో ఉన్న వేహన్ కాఫీ లిమిటెడ్ యాజ మాన్యం సుందర రామ రాజు, పెదవేగి ఇన్స్పెక్టర్కి 10 లక్షల రూపాయలు ఖరీదు చేసే బొలెరో వాహనాన్ని జిల్లా ఎస్పీ యొక్క చేతుల మీదుగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నీ పురస్కరించుకుని వాహనాన్ని అంద చేసినారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా, ఆర్ ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న సామాజిక పెన్షన్ పథకం వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సామాజిక పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేయడం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో పెన్షన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, సమయ పాలనతో పెన్షన్లను ఇంటి వద్దకే అందించి ప్రజల హృదయాలను గెలుచుకుంటోందని పేర్కొన్నారు. సామాజిక పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వృద్ధులు మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి నెలా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ అందడం తమకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## యువతకు సూఫియా సుఫీ పిలుపు
### క్రీడలను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచన

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్.వి.ఆర్. ఢ జె.సి. ఎన్ఆర్ఐ యూనివర్సిటీలో సోమవారం గిన్నిస్ వరల్డ్ రికార్డుల గ్రహీత సూఫియా సుఫీ పాల్గొనగా 2కే మారథాన్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేటి యువత స్మార్ట్‌ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని అన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాస పెంపుకు, ఆరోగ్యవంతమైన జీవనశైలికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో వ్యాయామం, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాటి ద్వారా ఒత్తిడి తగ్గి లక్ష్యాల సాధనలో మరింత ఏకాగ్రత పెరుగుతుందని సూచించారు. తన జీవిత ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలను విద్యార్థులతో పంచుకొని వారిలో స్ఫూర్తిని నింపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఆర్ట్ వెంకట్రావు, వైస్ ఛాన్సలర్ డా. కె.ఆర్.యస్. సాంబశివరావు, ప్రో వైస్ ఛాన్సలర్ డా. సి. నాగభాస్కర్, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ. శ్రీనివాస్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ సయ్యద్ అషరత్ పర్వీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించినట్లు డా. సి.నాగభాస్కర్ తెలిపారు.





## జాతీయ స్థాయి ఈత పోటీలకు శ్రీ ఆదిత్య కళాశాల విద్యార్థి ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

శ్రీ ఆదిత్య కళాశాల, అగ్రహారం, ఏలూరుకు చెందిన బీఎస్సీ విభాగం విద్యార్థి షేక్ హకీల్ జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ అరుదైన విజయంతో కళాశాల ఖ్యాతి మరింత పెరిగిందని యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు షేక్ హకీల్‌ను అభినందించి, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కళాశాల ప్రతినిధులు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో హకీల్ విశిష్ట ప్రదర్శన కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి
### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తనవంతు బాధ్యతను నిర్వర్తించి భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్రు కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ వారోత్సవాలు సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం "పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత-మన భవిష్యత్తు" అనే సందేశంతో రూపొందించిన పోస్టర్లు మరియు జ్యూట్, క్లాత్ బ్యాగులను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణానికి హానీ కలిగించే పనిని ఏ ఒక్కరూ చేపట్టవద్దన్నారు. పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్, క్యారీ బ్యాగులను వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ యల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇఇ ఏ.రామచంద్రమూర్తి, సహాయక పర్యావరణ ఇంజినీర్లు కె.సంధ్య, యస్.రమేష్, ఇతర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడంలో అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది
### ఎన్టీఆర్ సామాజిక బరోసా పింఛన్లను శనివారపుపేట-1లో లబ్ధిదారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పంపిణీ.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు, శనివారపుపేట-1 మంచినీళ్ళవారి వీధిలో ఎన్టీఆర్ సామాజిక బరోసా పింఛన్లను సోమవారం ఇంటింటికి వెళ్ళి ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లు నగదును స్వయంగా లబ్ధిదారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అందజేశారు. లబ్ధిదారులతో మమేకమై వారి ఆరోగ్యపరిస్థితులు, జీవనవిధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు చెత్తసేకరణకు ఇంటింటికి పంచాయితీ సిబ్బంది వస్తున్నారా అని అడగగా, బాగానే వస్తున్నారని అయితే డ్రైనేజీ మురుగు సరిగ్గా పారుటలేదని చెప్పటంతో వెంటనే సరిచెయ్యాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఏటువంటి సమస్యలు ఉన్నను ప్రజలు టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదులు చెయ్యాలని జిల్లా కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాటాడుతూ పింఛన్లు సొమ్మును జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు రేపటికోసం కొంత పొదుపు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిరోజూ కొంతసేపు నడక వంటి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ రోజు 2,55,816 మంది ఫించన్లు దారులకు రూ 113.29 కోట్ల రూపాయిలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఫించన్లు పంపిణీ ఈ రోజు సాయంత్రం కల్లా నూరుశాతం పింఛన్లు పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. అనివార్య కారణాలు వలన ఈరోజు తీసుకోకపోతే వారికి 02వ తేదీన పింఛన్లు సొమ్ము పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో 4959 మంధి స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు సచివాలయ ఉద్యోగులు మరియు ఇతర ప్రభుత్వ సిబ్బందితో పంపిణీ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, తహాశీల్దారు కె.గాయత్రీదేవి, రెవిన్యూ, గ్రామ పంచాయితీ, స్వర్ణగ్రామ సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మెగా డీఎస్సీ-2025 అవకతవకాలపై వైసీపీ యువజన విభాగం ధర్నా
### నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్న అవకతవకలు, నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయంపై నిరసన వ్యక్తం చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై . ఎస్ . జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఏలూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గంట సాయి ప్రదీప్ నాయకత్వం వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) హాజరుకాగా, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, ఏలూరు పార్లమెంట్ ఇన్‌చార్జి కారుమూరి సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిళ్లపల్లి జయప్రకాష్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించి, అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, యువజన మరియు విద్యార్థి విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అలాగే అన్ని నియోజకవర్గాల యువజన, విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలి - డీఎస్సీ అవకతవకలను వెంటనే సరిదిద్దాలి" అని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.



# మలేరియా లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి

- ఈనెల 30వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు.
- దోమల నియంత్రణ మనందరి బాధ్యత.
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవాల అవగాహన గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు జూన్ నెల్లో నిర్వహించుకోవడం జరుగుతుందని ఈనెల 30 వరకు వీటిని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మలేరియా వ్యాధిపట్ల ప్రతిఒక్కరిలో అవగాహన కల్పించాలని నివారణ, నియంత్రణ, చికిత్సకు తీసుకోవల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. ఇంటిచుట్టూ, పైకప్పులపై కూలర్లలో, పూలకుండీలలో నిల్వ నీటిని తొలగించాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమయ్యే ఈ సమయంలో దోమల పెరుగుదల ఎక్కువగా ఉండటం వల్ల మలేరియా, డెంగ్యూ. చికెన్ గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. తరచుగా జ్వరం రావడం, వణుకుతో కూడిన జ్వరం, తలనొప్పి, వళ్లునొప్పులు,



అధిక చెమటలు, బలహీనత, నీరసం మలేరియా లక్షణాలని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూచుకోవాలని, కొబ్బరిచిప్పలు, పాతటైర్లు, పగిలినపాత్రలవంటి వాటిలో నీరు నిల్వలేకుండా తొలగించాలని సూచించారు. జ్వరాన్ని నిర్లక్ష్యం చేయవద్దని వెంటనే ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం, లేదా ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలన్నారు. రక్తపరీక్షా చేయించుకోవాలని సూచించారు. వైద్యుని సూచనలు పూర్తిగా పాటించాలని ఆమె సూచించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌద, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.యు.శోభ, డియంవో పి.యస్.యస్.ప్రసాదు, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి యల్.లక్ష్మీనారాయణ, ఏయంవోలు జె.గోవిందరావు, పి.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మలేరియా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు ప్రజల సహకారం అవసరం

దోమల నియంత్రణపై అవగాహన ర్యాలీలు నిర్వహించిన వైద్య బృందాలు



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యులు టీనా, నరేంద్ర కృష్ణ, జ్ఞాన సందీప్, మంజుల దేవి, సంధ్యా ప్రియల నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, కూలర్లు, డబ్బాలు, టైర్లు తదితర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమ తెరలు మరియు దోమల నివారణ సాధనాలను వినియోగించడం వంటి జాగ్రత్తలను పాటించాలని సూచించారు. జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబం దోమల నియంత్రణ చర్యల్లో చురుకుగా పాల్గొనాలని వైద్యులు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుట్టాయిగూడెంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నా అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు కారం రాఘవ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ తగరం బాబురావు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించచాలని డిమాండ్ చేశారు,. కృష్ణ, గోదావరి బేసిన్ లో ఉన్న గ్యాస్ లో సగం రాష్ట్రానికి కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం యుద్ధం సాకుగా చూపించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి వేసిందని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం వలన నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాణిజ్య గ్యాస్ ధర ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచడం వల్ల





చిన్న చిన్న వ్యాపారస్తులు దివాలా తీసి ఎలా బతకాలో తెలియని స్థితిలో ఉన్నారని అన్నారు. పెరిగిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ రేట్లను తక్షణమే తగ్గించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిలుగుమిల్లి మండల నాయకులు ఈబిచర్ల భూషణం, పి వై ఎల్ డివిజన్ అధ్యక్షులు కేచ్చేల పోతిరెడ్డి, ప్రగతి శీల మహిళా సంఘం నాయకులు కారం లక్ష్మి, పిడిఎస్యు జిల్లా నాయకులు బంన్నే,వినోద్, పెసా కమిటీ కార్యదర్శి ఉపాధ్యక్షులు గుజ్జు రమేష్, బాబు, లక్ష్మణ్., తదితరులు పాల్గొన్నారు.

# అవ్వాతాతల కళ్లల్లో ఆనందం.. గడప గడపకూ చేరిన 'ఎన్టీఆర్ భరోసా'!

- తాడిపర్రులో స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్ – ఇస్త్రీ చేస్తూ ప్రజలతో మమేకమైన జననేత
- మాట తప్పని కూటమి ప్రభుత్వం.. ఆర్థిక ఇబ్బందుల్లోనూ సకాలంలో 'ఎన్టీఆర్ భరోసా'

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గం, ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామం నేడు సరికొత్త ఆప్యాయతలకు వేదికైంది. తెల్లవారుజామునే రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ గ్రామంలో పర్యటించి, 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.కేవలం అధికారిగా కాకుండా, ఒక ఇంట్లోని పెద్దకొడుకులా ప్రతి గడపకూ వెళ్లిన మంత్రి.. అవ్వాతాతలను, దివ్యాంగులను గుండెలకు హత్తుకున్నారు. పెన్షన్ డబ్బులను చేతిలో పెడుతూ.. "అవ్వా! ప్రతి



నెలా పెన్షన్ సకాలంలో అందుతుందా? ఈ డబ్బులు నీకు దేనికి ఉపయోగపడుతున్నాయ" అంటూ ఆప్యాయంగా ఆరా తీశారు. మంత్రి దుర్గేష్ పలకరింపునకు వృద్ధులు, మహిళలు మురిసిపోతూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ పర్యటనలో మంత్రి దుర్గేష్ స్వయంగా బట్టలు ఇస్త్రీ చేసి, శ్రమజీవుల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకుంటూ అందరి దృష్టినీ ఆకర్షించారు. అనంతరం స్థానిక రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అబద్ధాల అడ్డుగోడలు బద్దలు.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం!**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో



మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ పెన్షన్ల పంపిణీనే నిదర్శనమన్నారు. "గతంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే పెన్షన్లు రావని, ఆఫీసుల చుట్టూ తిరగాలంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారం చేశారు. "గత ప్రభుత్వం పెన్షన్ రూ.1,000 పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే.. మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌ను ఏకంగా రూ.4,000కు పెంచి పేదల గుండెల్లో నిలిచింది. అలాగే దివ్యాంగులకు రూ.6,000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 అందిస్తూ అండగా నిలబడ్డాం." అన్నారు.

**అభివృద్ధి పనుల పరిశీలన – త్వరితగతిన పూర్తికి ఆదేశాలు**

తాడిపర్రు గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంత్రి దుర్గేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ, గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి దుర్గేష్ సందర్శించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యానికి గురైన పలువురుని ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకం అమలు చేసేది ఎప్పుడు.?

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు)72వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఏలూరు 1డివిజన్ నందు లక్కోజు జగదీశ్వరి అధ్యక్షతన మహిళా సమాఖ్య ముఖ్య నాయకుల సమావేశం జరిగినది.ఈ సమావేశంలో పాల్గొన్న మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు జెండాను ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో అనేక వాగ్దానాలను ఇచ్చి మహిళల ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని ప్రచారం చేస్తున్న కూటమి నాయకులు స్త్రీ శక్తి పథ కం ద్వారా రాష్ట్రంలో 18 సంవత్సరములు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తానన్న హామీ రెండు సంవత్సరాలుగా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గత కొద్ది రోజులుగా ప్రతి సమావేశంలోనూ మహిళా రిజర్వేషన్ల అంశం ప్రస్తావిస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని విమర్శించారు. మాటల్లో మాత్రమే మహిళా సాధికారత, మహిళా వికాసం గురించి చెబుతున్నారని చేతల్లో అవి కనిపించడం లేదని ఆరోపించారు. తక్షణమే కూటమి ప్రభు త్వం ఆంధ్ర రాష్ట్ర మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటు వంటి మహిళా వ్యతిరేక విధానాలను ఈరోజు నుండి జూన్ 4వ తేదీ వరకు జరిగే వ్యవస్థాపక వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా మహిళలందరికీ తెలియజేసి వారిని చైతన్యపరిచే విధంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు, సభ్యులు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎల్.సూర్యావతి, ఎ.రంగమ్మ, కె.రామలక్ష్మి, పి.సరస్వతి,కే.పార్వతి, ఏ.రాజి,డి.ఉమ,డి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ పరిస్థితులు ప్రతిబింబించేలా జనగణన 2027 జాబితా ఉండాలి

### కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల నిర్వహించిన 'జనగణన 2027' జాబితా క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే విధంగా ఉండాలని, వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న డేటా ఆధారంగా దీనిని విశ్లేషించి పూర్తి ఖచ్చితత్వంతో రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వైఖోం నిదియా దేవితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణన 2027 డేటా విశ్లేషణ, భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్, 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్, 'అక్షరాంధ్ర' లెర్నర్స్ నమోదు, 'పి 4' (గ్రా4) కార్యక్రమం, 'తల్లికి వందనం' లబ్ధిదారుల ఎంపిక, 'ఐ గాట్ కర్మయోగి' తదితర అంశాల పురోగతిపై మండలాల వారీగా సుదీర్ఘ సమీక్ష చేపట్టారు.వివిధ శాఖల డేటాతో క్రాస్ చెక్ చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కోవిడ్ కారణంగా జనగణన ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు. 2011 జనాభా లెక్కలకు, ప్రస్తుత గణాంకాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను (గ్యాప్స్) గుర్తించడానికి క్రాస్ చెక్ చేయాలని స్పష్టం చేశారు. ఇందు కోసం వివిధ విభాగాల డేటాను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు.డి.ఆర్.డి.ఎ స్వయం సహాయక సంఘాల వివరాలు.ఉపాధి హామీ ద్వారా జాబ్ కార్డ్ దారుల గుర్తింపు.ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖలు: రైతు ఖాతాలు, లబ్ధిదారుల వివరాలు.పంచాయతీ, మున్సిపల్ విభాగాలు, ఇంటి పన్ను రసీదులు. ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల కనెక్షన్లు. అంగన్వాడి లబ్ధిదారులైన తల్లులు, పిల్లల వివరాలు ఈ డేటా ఆధారంగా జనాభా లెక్కల్లో వ్యత్యాసాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. జనాభా తగ్గినట్లయితే దానికి గల స్పష్టమైన కారణాలను విశ్లేషిస్తూ, మండల గణాంకాధికారి సమన్వయంతో గురువారం సాయంత్రానికి మండల స్థాయి అధికారులు నివేదిక సిద్ధం చేయా లన్నారు. ఈ ఎక్సర్‌సైజ్ పూర్తి చేయడానికి ప్రభుత్వం జిల్లాకు ఒక వారం గడువు ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్' ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు ఒక నియోజకవర్గం నుండి వేరే నియోజకవర్గానికి మారిన వివరాలను బి.ఎల్.ఓ లు ఖచ్చితత్వంతో సేకరించాలన్నారు. మ్యాపింగ్ పక్కాగా ఉంటేనే భవిష్యత్తులో ఓట్ల ప్రక్రియకు ఎటువంటి అవరోధాలు ఉండవని స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పీజీఆర్ఎస్ పరిష్కారాలు చూపాలని జిల్లా జాయింట్ కలెక్ట



ర్ వైఖోం నైదియాదేవి అన్నారు, ఇటీవల కాలంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కార స్థితిగతులపై ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.అధికారులు ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచారించి, స్పష్టతతో కూడిన నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు.అర్జీదారుడు పూర్తిగా సంతృప్తి చెందేలా వంద శాతం నాణ్యతతో అర్జీలను క్లోజ్ చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు.ఎస్.జి.ఎస్.డబ్ల్యూ నోడల్ అధికారి విజయలక్ష్మి మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ఆన్లైన్ సేవలను పౌరులకు చేరవేయడానికి మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు.పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా సత్వరమే పౌర సేవలు పొందేందుకు ఇది దోహ దపడుతుందన్నాయి.మనమిత్ర యాప్ వినియోగంలో కోనసీమ జిల్లా రాష్ట్రంలోనే 7వ స్థానంలో నిలిచిందని, ప్రతి పౌరుడు ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు 'లెర్నర్స్ నమోదు' ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ.ఎఫ్.ఎస్ మిస్సింగ్ డేటాను వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన పి4 ప్రక్రియలో భాగంగా బంగారు కుటుంబాలను' తనిఖీ చేసి, వారికి మార్గదర్శకులను కాంట్రాక్ట్ చేస్తూ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలన్నారు.తల్లికి వందనం పథకానికి అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఈ-కేవైసీలను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఐ గాట్ కర్మయోగి ప్రభుత్వ ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఇందులో నమోదై, నెలకు మూడు దఫాలుగా తమ అభిప్రాయాలను/ఫీడ్‌బ్యాక్‌ను ఆన్‌లైన్ ద్వారా తెలియ జేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, జిల్లా సరఫరా అధికారి ఎ. ఉదయభాస్కర్, డి.ఎమ్.హెచ్.ఓ దుర్గారావు దొర, డి.ఆర్.డి.ఎ పి.డి డి. రాంబాబు, డి.పి.ఓ శాంత లక్ష్మి మరియు ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులను సీఎం చంద్రబాబు ఆదుకోవాలి

-మాజీ ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్ వినతి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆక్వా రైతులు తీవ్ర నష్టాలతో సంక్షోభంలో కురుకుపోయారని, యుద్ధపాతిప్రదికన సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కలగజేసుకుని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్పు అంగర రామ్మోహన్ అంగర రామ్మోహన్ విజ్ఞప్తి చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లోని ఆయన స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంగర మాట్లాడారు. ఆక్వా సాగు ద్వారా ఏపీకి 12 శాతం ఆదాయం వస్తోందని ఈ రంగాన్ని ఆదుకోవాల్సిన తక్షణ ఆవశ్యకత సీఎం పై ఉందని ఆయన అన్నారు. ప్లాంట్ల యజమానులు అందరూ సిండికేట్ అయి ఇతర దేశాల్లో ధర 10 శాతం తగ్గిస్తే మనకు 50 శాతం తగ్గించేసి కొనుగోలు చేస్తూన్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు ఈ ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు కనీస గ్యారెంటీ గిట్టుబాటు ధర వచ్చేలా రొయ్యలును కొనుగోలు చేసే ప్లాంట్లు వద్ద ఆర్డిఓ, తాసిల్దార్లను పెట్టి కనీస గిట్టుబాటు ధరలకు కొనిపించాలని, లేదంటే ఆక్వా రైతులకు ఆత్మహత్యలె గతని ఆయన తెలిపారు. ఆక్వా సాగు పేకాట మాదిరిగా మారిందని నూటికి 9 మంది పోతుం టే పదిమందికి మాత్రమే సాగు ఫలిస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు నాయు డు సీరియస్‌గా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడి ఆక్వా రైతులను ఆదుకోవాలని మాజీ ప్రభుత్వ విప్పు అంగర రామ్మోహన్ ఈ సందర్భంగా సీఎంకు విజ్ఞప్తి చేశారు.

# మధ్యాహ్న భోజన పథకం మెనూ తప్పక పాటించాలి

### కుక్, హెల్పర్స్‌కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం

పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలులో ప్రభుత్వం సూచించిన మెనూను తప్పక పాటించాలని మండల విద్యాశాఖాధికారి సిహెచ్. నరేంద్ర రాయ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం కుక్, హెల్పర్స్ కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నరేంద్ర రాయ్ మాట్లాడుతూ 2026 - 27 విద్యా సంవత్సరం పాఠశాలల్లోని విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన రుచికరమైన మధ్యాహ్నం భోజనం ప్రభుత్వం ఆదేశాల మేరకు మెనూ తప్పక పాటిస్తూ, అందించాలని సూచించారు. పాఠశాలల్లోని వంట చేయు ప్రదేశాలు, విద్యార్థులు భోజనం చేసే గదులు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పాత్రలపై మూతలు ఉంచాలని, కుక్ మరియు హెల్పర్స్ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. వంట తయారీలో తీసుకోవలసిన జాగ్రత్తలపై



వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వంట చేయు ప్రదేశాలలో ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ఎం. శ్రీనివాస్, సి, సి హెచ్ పరిశీలకురాలు కె. శ్రీదేవి వ్యవహరించారు. సోమవారం నుండి శనివారం వరకు విద్యార్థులకు అందించే మెనూ తయారీపై వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్, హెల్పర్స్ చేత పాఠశాలల్లో విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేయునట్లు ప్రతిజ్ఞ చేయించారు.

## వైయస్సార్సీపి గ్రేటర్ రాయలసీమ అధికార ప్రతినిధి కెవి రమణకి అభినందనలు!

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కేవి రమణని గ్రేటర్ రాయలసీమ అధికార ప్రతినిధిగా ఎంపిక చేసిన సందర్భంగా వైయస్సార్సీపి జిల్లా పార్టీ ఆఫీసులో బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభ జరిగింది. ఈ సభలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి,



వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నల్లపురెడ్డి, మాజీ మేయర్ వసీం సలీం, వైఎస్ఆర్సిపి పిఎసి సభ్యులు నదీం అహ్మద్, హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి, రిలాక్స్ నాగరాజు, సీనియర్ న్యాయవాది బండి సత్యనారాయణ రెడ్డి, ప్రజాభూమి ప్రతినిధి డి. రాజా హోన్నూర్, జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న పాల్గొని ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ వైయస్సార్సీపి సరైన సమయంలో రాయలసీమ పట్ల సమగ్రమైన అవగాహన కలిగిన కె.వి.రమణని అధికార ప్రతినిధిగా నియమించడం ముదావహమని, అలాగే కేవీ రమణ మచ్చలేని మనిషిగా తన జీవితమంతా పేద ప్రజల కోసం పనిచేశారని, అభివృద్ధి వికేంద్రీకరణ తోనే రాష్ట్రం సమగ్రాభి వృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి ప్రత్యర్థులు కూడా మెచ్చుకోదగ్గ మేధావి వర్గమని కొనియాడారు. భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి బలోపేతానికి, అధికారపక్షం దుర్మార్గాలను ఎండ కట్టడానికి నిర్మాణాత్మకమైన సూచనలతో మీడియా, సోషల్ మీడియాలో డిబేట్స్ చేయాలని, అందులకు అనంతపురం జిల్లా పార్టీ యావత్తు కె.వి.రమణకు అండగా నిలబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కె.వి రమణ మాట్లాడుతూ నాపై విశ్వాసం, నమ్మకం ఉంచి ఇంత బృహత్తర బాధ్యతను అప్పగించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ బాధ్యతలు అప్పగించడానికి జిల్లా నుంచి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఉరవకొండ మాజీ శాసనసభ్యులు విశ్వేశ్వర్ రెడ్డికి అలాగే అనంతపురం జిల్లా అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో నేడు భయంకరమైన పరిస్థితి నెలకొన్నాయని, ఈ పరిస్థితులు పోవాలంటే వైసీపీ అధికారంలోకి రావాలని అందులకు మనమందరం సమిష్టిగా పనిచేయాలని, నా వంతుగా అహర్నిశలు పనిచేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె.వి రమణ స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు బెస్త సాధికారిక నాయకులు కే శ్రీనివాసులు, సురేష్, ఎర్రిస్వామికు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కెవి రమణని, శాలువలు, పూలహారాలతో సత్కరించి గౌరవించారు.

## ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించడమే మా ముందున్న లక్ష్యం

**- అడిగిన వెంటనే మా నాయకుడు ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నారు...**
**- గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేలా చూస్తాం, గ్రామంలో సీసీ రోడ్లు వేయిస్తాం మర్రిస్వామి కొండకు దారి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం -బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే అమిలినేని**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా గొప్ప మనసున్న మనిషని ఎక్కడా కూడా పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో మేము ఇక్కడ నుంచి పంపే ప్రతి ఒక్క అప్లికేషన్ కూడా వెనక్కి పంపకుండా ముఖ్యమంత్రి సహాయనిధికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. అంతే కాకుండా లెటర్ అఫ్ క్రెడిట్ ద్వారా నేరుగా పూర్తి ఖర్చు ప్రభుత్వం భరించేలా ముందస్తుగా ఇస్తూ ప్రజలను ఆదుకుంటోందని అన్నారు. అందులో భాగంగానే సోమవారం శెట్టూరు మండలం యరబోరెపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మండల పార్టీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 11మంది బాధితులకు దాదాపు 12.42 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. గత ఐదేళ్లు మంత్రిగా పనిచేసిన ఉషా శ్రీ చరణ్, ఎంపీగా పవనిచేసిన రంగయ్య కానీ గ్రామాల్లో పర్యటించకుండా కనీసం కొన్ని గ్రామాల్లో అయినా మౌళిక వసతులు కల్పించకుండా విస్మరించారని, అదే కాకుండా బీటీపీ కాలువ పనులను పక్కన పెట్టి ఇటు రైతులును గాలికి వదిలేశారని, ప్రతి గ్రామం అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పనిచేస్తామని, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రోడ్లు, సీసీ రహదారులు, మౌళిక వసతులు కల్పించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. అంతే కాకుండా రెండు రోజుల క్రితం పంచాయతీలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది అని గ్రామస్థులు తెలియజేయడంతో వెంటనే రెండు బోర్లు వేయించామని పుష్కళంగా నీళ్లు పడటం చాలా సంతోషమని, గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేలా డీఎమ్ తో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. మర్రిస్వామి కొండకు దారి నిర్మాణం కోసం మా సిబ్బందిని పంపి ఎలా వేయడానికి కుదురుతుంది పరిశీలిస్తామని తెలిపారు..

## కొట్టాలపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ

**- : కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ..**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



బుక్కరాయ సముద్రం మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా వివిధ రకాల పెన్షన్ 4000 నుంచి 15000 రూపాయల



వరకు భరోసా పథకం కింద పెన్షన్ పంపిణీ చేయడం మన ప్రభుత్వం పేదలకు ఇస్తున్నటువంటి గొప్ప భరోసా అని, ప్రతి నెల ఒకటో తారీఖున ఉదయమే పెన్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నదని, ఎంతోమంది తమ జీవనోపాధికి, జీవనానికి ఆసరాగా పెన్షన్ ఉపయోగపడుతున్నదని, ప్రజల సంక్షేమం కోసమే నిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ కొరకు ఎంతో ఖర్చు పెడుతున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తున్న ఈ మంచి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని తెలిపారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. పెన్షన్ కార్యక్రమం అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యే సందర్శించి చిన్నపిల్లలకు అందుతున్నటువంటి పౌష్టిక ఆహారము గురించి, ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేస్తున్నారు అడిగి తెలుసుకుని, కొన్ని సూచనలు అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, మండల రెవెన్యూ అధికారులు, స్థానిక గ్రామ సెక్రెటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్, ఎంపీపీ దాసరి సునీత, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజ, సొసైటీ చైర్మన్ కేసన్న, నాయకులు, పేర్ల శ్రీనివాసరెడ్డి పేర్ల మునిరెడ్డి కూల్లూరు సూర్య ప్రకాష్ రెడ్డి, కూలూరు రామసుబ్బారెడ్డి, కుల్లూరు రామకృష్ణారెడ్డి, ఏనుగుల రామచంద్రారెడ్డి, కురుబ శ్రీరాములు, వడ్డే పెద్ద పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ప్రతిభా పురస్కార ప్రధాన ఉత్సవం--2026"

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ధర్మవరం పట్టణంలోని శ్రీ షిరిడి సాయి కళ్యాణమండపంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "శ్రీ వాల్మీకి ప్రతిభా పురస్కార ప్రధాన ఉత్సవం--2026" అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా



లక్ష్మీనారాయణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సత్యసాయి జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట మార్కులు సాధించిన 329 మంది వాల్మీకి విద్యార్థులకు షీల్డ్‌లు, ప్రశంసా పత్రాలు, శాలువాలు, నగదు పురస్కారాలను అందజేయడం ఎంతో సంతోషంగా అనిపించిందన్నారు. విద్యార్థుల కృషిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు మరింత ప్రేరణ అందించవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ క్రమశిక్షణ, అంకితభావంతో విద్యను అభ్యసించాలని సూచించారు. అలాగే పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సాహం అందించాలని కోరారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి విద్యే బలమైన ఆయుధమని, ప్రతి విద్యార్థి స్వయం ప్రకాశకుడిగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వాల్మీకి విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా కృషి చేయాలని, వారి విద్యా ప్రగతికి అంబికా ఫౌండేషన్ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు, సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో వాల్మీకి సోదర సోదరీమణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వాల్మీకి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ..

**- : అనంతపురం నగరంలోని బుడ్డప్పనగర్ లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరంలోని 35వ సచివాలయం పరిధిలోని బుడ్డప్పనగర్ లో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పాల్గొని, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నెలనెలా పెన్షన్లను పంపిణీ చేస్తున్నారా, ఎవరైనా డబ్బులు ఆడిగారా అంటూ ఆరా తీశారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా షేక్ నసీమా, పార్వతమ్మ, ఇమామ్ బి అనే లబ్ధిదారులకు 4 వేల చొప్పున వృద్ధాప్య పెన్షన్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ?ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ వెంకట్రామిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని సత్యనారాయణ పేటకు చెందిన నేత్రావతి అనే మహిళ ఆదివారం రాత్రి నుండి కనబడుట లేదని ఆమె కుమారుడు మురళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి నుండి కనిపించకపోవడంతో పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో ఆచూకీ కోసం ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పుట్టపర్తి నిరసనకు హిందూపురం వైకాపా యువకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం పుట్టపర్తి లో జరిగిన నిరసనకు హిందూపురం పార్టీ యువకులు బయలుదేరి వెళ్లారు. డియస్సీ-2025 లో జరిగినటు అవకతవకలు, మోసాలపై పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి లో జరిగిన నిరసనలో హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మనోజ్ జూలియట్ (మింటూ), వైఎస్ఆర్సిపి యువ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యాలను వైకాపా యువజన విభాగం నాయకులు ఎండగట్టారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**-భగీరథ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతిభ సేవా పురస్కారాలు ప్రదానం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ దాళవటం మణిప్రియ సూచించారు. హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో భగీరథ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రతిభ సేవా పురస్కారాల ప్రదానోత్సవ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు భగీరథ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం అవార్డులు అందజేయడం అభినందనీయమన్నారు. విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అవార్డులు, ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 150 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు అందజేశారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను అతిథులు అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లైవ్‌స్టాక్ డైరెక్టర్ వెంకటేష్, అనంతపురం సగర సంఘం అధ్యక్షులు నాగముని, బెంగళూరు రాము, మాజీ ఎంపీపీ రొద్దం యు.నరసింహులు, భగీరథ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ డైరెక్టర్ ఆదినారాయణప్ప, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోరాటానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్

**-నిరసన శిబిరంలో కార్మికులతో చర్చలు**
**-మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ హామీ.**
**-అందరికీ న్యాయం చేయాలని కార్మిక సంఘం నాయకుల డిమాండ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గత 14 రోజులుగా సిఐటియూ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసనలు నిర్వహిస్తున్నారు. మృతి చెందిన, ఉద్యోగ విరమణ పొందిన ఆప్కాస్ కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించడం, ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు కల్పించడం వంటి డిమాండ్లతో ఆందోళన కొనసాగుతోంది. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నిరసనకు ఎట్టకేలకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పందించారు. సోమవారం నిరసన శిబిరాన్ని సందర్శించిన ఆయన కార్మికులు, సంఘ నాయకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. దీంతో రెండు వారాలుగా కొనసాగుతున్న ఆందోళనలో తొలి అధికారిక స్పందన లభించినట్లైంది. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నామని తెలిపారు. అయితే ప్రస్తుతం అందరికీ ఒకేసారి ఉద్యోగ అవకాశాలు కల్పించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో భాగంగా మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాల్లో ఒకరికి తప్పనిసరిగా ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ఉన్నతాధికారుల సూచనలు, ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అయితే కార్మిక సంఘాల నాయకులు కమిషనర్ సమాధానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలతో పాటు రిటైర్డ్ అయిన కార్మికుల కుటుంబాలకు కూడా న్యాయం జరగాలని, ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఇప్పటికే అదనపు కార్మికులుగా పని చేస్తున్న వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా మున్సిపాలిటీ కోసం కష్టపడ్డ కుటుంబాలను విస్మరించడం సరికాదని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో కొంత ఆశాభావం వ్యక్తమైనప్పటికీ, స్పష్టమైన నిర్ణయం వెలువడే వరకు ఆందోళన కొనసాగుతుందని సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు చంద్ర, మల్లయ్య, కోశాధికారి ప్రదీప్, శ్రీరాములు, శేఖర్, రంగనాథ్, మారుతి, మూర్తి, శంకర్, మంజునాథ్, మహిళా కమిటీ సభ్యులు ఈశ్వరమ్మ, గుజరత్న, కవిత, మహేశ్వరమ్మతో పాటు పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఐఐటీలో "పురం" విద్యార్థికి 500వ ర్యాంక్

**-అభినందనల వెల్లువ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన రవీంద్రారెడ్డి, భారతి దంపతుల కుమారుడు వినయ్ రెడ్డి ఐఐటీలో ఆలిండియా స్థాయిలో 500 ర్యాంక్ సాధించారు. ఇటీవల విడుదలైన ఐఐటి ఫలితాల్లో వినయ్ రెడ్డి జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించారు. విజయవాడ, హైదరాబాద్ లలో ఐఐటీలో ప్రవేశానికి శిక్షణ పొందారు. వినయ్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల ఉపాధ్యాయులు, పాత్రికేయులు, వివిధ వర్గాలు అభినందించారు.

## జీఓ నెం.6లో అదనపు సంక్షేమ పథకాలు చేర్చాలి

**-డిప్యూటీ తహసీల్దార్‌కు యూటీయూసీ నాయకుల వినతి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జీఓ నెం.6లో ప్రస్తుతం ఉన్న నాలుగు పథకాలతో పాటు మరో ఏడు సంక్షేమ పథకాలను చేర్చాలని యూటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను 2026 మార్చి 1 నుంచి అమలు చేయాలని కార్మిక శాఖ ప్రకటించడం స్వాగతించదగ్గ విషయమని తెలిపారు. అయితే పథకాల కింద ప్రకటించిన ఆర్థిక సహాయాలు కార్మికుల అవసరాలకు సరిపోని స్థాయిలో ఉన్నాయని, వాటిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వివాహ కానుకను రూ.2 లక్షలకు, ప్రసూతి సహాయాన్ని కనీసం రూ.50 వేలకు, సహజ మరణ పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందించడంతో పాటు, 18 సంవత్సరాల వయస్సు నుంచి లేబర్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడికి వయోపరిమితి లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని, పనిముట్లు ఉచితంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఆడపిల్లల వివాహాలకు మాత్రమే కాకుండా మగపిల్లల వివాహాలకు కూడా పథకం వర్తింపజేయాలని, కార్మికుల కుమారుల భార్యల ప్రసూతికి సైతం సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ప్రమాదాల్లో అంగవైకల్యం చెందిన కార్మికులకు రూ.7.50 లక్షలు, ప్రమాద మరణం చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించేలా జీఓ నెం.6లో సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జీవో నెం.6ను పునఃసమీక్షించి అదనపు పథకాలను చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ మహేష్‌కు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూటీయూసీ నాయకులు ఎ. శ్రీనివాసులు, కే. తిప్పన్న, నరసన్న, శ్రీరాములు, తిమ్మక్క, శశి, నూరుల్లా, సిగ్బతుల్లా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరీ కాలనీ సమస్యలు పరిష్కరించండి

**-విన్నవించిన కాలనీవాసులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, కాలనీలో రహదారులు, మురికి కాలువలు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న మట్టి రోడ్డు బురదమయం కావడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. దీనికి తోడు ఆ కాలనీ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాల కోసం సామాగ్రి తరలించే నేపథ్యంలో వాహనాల రాకపోకలు సాగించేందుకు అనేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కాలనీలో నెలకొన్న సమస్యలపై పలమార్లు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జగన్నాథ్, చంద్రశేఖర్, మణి భూషణ్, అశోక్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి విమర్శ

ప్రజాభూమి, కడప సిటీ:




ఎన్డీఏ ప్రభుత్వ విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుశీదని, ఆ వాస్తవాన్ని ప్రజలకు చెప్పే ధైర్యం ప్రధానమంత్రి న రేంద్ర మోదీకి లేదని వైఎస్సార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి విమర్శించారు.సోమవారం కడపలో ఇందిరాభవన్లో నిర్వ హించిన విలేక రుల సమావేశ శీలో ఆమె మాట్లాడుతూ ప్రజలు అందుబాటులో ఉన్న వన రులను పొదుపుగా వినియోగి శీచాలని ప్రధాని చేసిన సూచ న వెనుక కేంద్ర ప్రభుత్వ వైప ల్యాలే కారణమని అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి గందరగోళ గా మారడానికి కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరి శీచకపోవడమే ప్రధాన కారణ మని ఆమె పేర్కొన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికు ల హక్కులను రక్షించే హక్కు ఆధారిత వ్యవస్థ అని, అయి తే దాని స్థానంలో తీసుకు వస్త న్న వి.బి.జి.ఆర్.ఎం.జీ. విధానంలో కార్మికులకు అవసరమై న భద్రతా ప్రమాణాలు లేకపో వడం ఆందోళనకరమని ఆమె అన్నారు.అలాగే ప్రజలు ఎక్క వ మంది పిల్లలను కనాలని ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు చేసిన సూచన, అందుకు ప్రోత్సాహకాలు ప్రక టించడం వ్యంగ్యంగా, విరుద్ధ శీగా ఉందని విజయజ్యోతి వ్యాఖ్యానించారు.ఒకవైపు ఉ పాధి, విద్య, వైద్య రంగాల్లో ప్ర జలు ఇబ్బందులు పడుతుం టే,మరోవైపు జనాభా పెంపు పై ప్రోత్సాహకాలు ప్రకటించడ ప్రభుత్వ విధానాల్లోని వైరుధ్య న్ని సూచిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ మీగడ అ శోక్ కుమార్ రెడ్డి,కేకేసీ జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాసు లు,జవహర్ బాలమంచ్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు బాషా, నాగమునెయ్య, జబీర్ అలీ, పీసీసీ మైనార్టీ జనరల్ సెక్రటరీ రఫీక్ ఖాన్, డీసీసీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, కుంచపు వీరయ్య, పాలెం హరిప్రసాద్, ఎస్. షమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కార్మిక విభాగ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ కేకేసీ బలోపేతానికి విజయజ్యోతి పిలువు

కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన కమ్గార్ అండ్ కరమ్చారి కాంగ్రెస్ (కేకేసీ) జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై నకాశ్ ఆటో యూనియన్ స్టాండ్ నాయకుడు అధాంబాషా, వైఎస్సార్ కాలనీకి చెందిన శివ, గౌస్ నగర్ ఆటో స్టాండ్కు చెందిన మౌలాలి, మండిబజార్ హమాలీ కార్మిక సంఘ నాయకుడు షేక్ ఖాసిం, నానాపల్లికి చెందిన బుడేన్ సాబ్, జబ్బర్ వలీ తదితరులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా విజయజ్యోతి మాట్లాడుతూ, అసంఘటిత రంగ కార్మికులు, ఆటో కార్మికులు, హమాలీలు మరియు శ్రమజీవుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉ ంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కేకేసీ మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేకేసీ జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లాలో ఇప్పటికే 15 ఆటో స్టాండ్లను ఏర్పాటు చేసి కార్మికులను సంఘటితం చేయడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది కార్మికులను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# పొగాకు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరం - డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్

ప్రజాభూమి,పులివెందుల




పొగాకు పదార్థాల వినియోగం అనేక ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతుందని, ప్రజలు పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని నగరిగుట్ట, బాకారాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్ సూచించారు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రాంత ప్రభుత్వ పొగాకు నివారణ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత ప్రాంతీయ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్, పొగాకు నివారణ విభాగం కౌన్సిలర్ సుమలత జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు, నోటి క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకర వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. యువత పొగాకు ఉత్పత్తుల పట్ల ఆకర్షితులు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవా లని సూచించారు. పొగాకు మానేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పొగాకు నివారణ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రజలకు పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పొగాకుకు దూరం -- పొగాకు మానేద్దాం -- ఆరోగ్యాన్ని కాపాడుకుందాం,నోటి క్యాన్సర్కు కారణం పొగాకు పొగాకు వద్దు -- ఆరోగ్యమే ముద్దు,పొగాకు అలవాటు ప్రాణాలకు ముప్పు ఆరోగ్యకర జీవితం కోసం పొగాకుకు గుడ్బై చెప్పండి యువత భవి ష్యత్తు కోసం పొగాకు రహిత సమాజం నిర్మిద్దాం అనే నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ, ఎస్టీఐ,టీబీ కౌన్సిలర్లు,వెంకటసుబ్బయ్య, బాదల్ వలి, భాగ్యలక్ష్మి, సబ్ యూనిట్ అధికారులు సతీష్ కుమార్,సిద్దయ్య, ఏఎన్ఎం సూపర్వైజర్ కృష్ణవేణి, సీడీఎస్ మేనేజర్ వల్లి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే మా ప్రాధాన్యత

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకొండప్ప కాలనీ సచివాలయం పరిధిలోని భేతెల్ చర్చి సమీపంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పులివెం దుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి వార్డులోని పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్ డబ్బుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నెలలో ఒకటవ తేదీ ఖచ్చితంగా ప్రతి ఇంటికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయు లకు కానీ ప్రభుత్వ ఉద్యోగస్తులకు కానీ నెలకు జీతము సరిగా ఇచ్చే వారు కాదని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి , పెన్షన్ దారులకు ఒకటవ తారీకు ఉదయాన్నే వారి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం పేద ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరానికి 33 ,000 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి పెన్షన్ ఇవ్వడం జరగడం లేదని ఒక్క మన ఆంధ్రప్రదేశ్లో మాత్రమే కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్క పేద ప్రజలకి అందించడం జరిగిందని ,గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేయడం జరిగిందన్నా రు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వాటన్నిటినీ అధిగమించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నారని అభివృద్ధిలో ముందుకు పోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఖాసిం వలి, విశ్వనాథ రెడ్డి, మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచపొగాకు వ్యతిరేక వారోత్సవాలు

## సందర్భంగా హెచ్పిసిఎల్ ఫ్యాక్టరీలో అవగాహన కార్యక్రమం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె ప్రవీణ్ కుమార్

ప్రజాభూమి, కడప సిటీ:




సోమవారంప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హెచ్పీసీఎల్ ఫ్యాక్టరీలో అ వగాహన కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా పో గాకు,నికోటిన్ ఉత్పత్తుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై హె చ్ పి సి ఎల్ ఉద్యోగులు, సిబ శీదికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. ప్రవీణ్ కుమార్ పాల్గొని,పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు వంటి తీవ్రమైన ఆ రోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ పో గాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశై లిని అవలంబించాలని సూచి శీచారు.ఎన్ సి డికార్యక్రమ అధికారి డా.ఆరిఫుల్లా మాట్లాడుతూ పొగాకు వ్యసనం వ్యక్తిగ త ఆరోగ్యానికే కాకుండా కుట శీబము,సమాజంపై కూడా ప్ర తికూల ప్రభావం చూపుతుం దని తెలిపారు.పొగాకు నియ శీత్రణ చట్టాల అమలుపై అవ గాహన కార్యక్రమాల ద్వారా పొగాకు రహిత సమాజ నిర్మ ణానికి కృషి చేయాలని పిలు పునిచ్చారు. సైకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ పొగాకు వ్యసనం ఒక మానసిక ప్రవర్తనా సమస్యగా మారుతుందని,స రైన కౌన్సెలింగ్,కుటుంబ సహ కారం, ఆత్మవిశ్వాసంతో ఈ వ్యసనాన్నిఅధిగమించవచ్చని వివరించారు.యువత పొగాక ఉత్పత్తులకు దూరంగా ఉండలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ పి సి ఎల్ యాజ మాన్యం,సిబ్బంది,వైద్య ఆరో గ్య శాఖ అధికారులు పాల్గొని పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేశా రు.ఈ అవగాహన కార్యక్రమా ల ద్వారా పొగాకు వినియోగా న్ని పూర్తిగా నిరోధించాల్సిన అవసరాన్ని వివరించారు.పో గాకు రహిత సమాజ నిర్మాణ నికి అందరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె ప్రవీ ణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# ప్రజల సంక్షేమమే మా ప్రాధాన్యత

## -పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకొండప్ప కాలనీ సచివాలయం పరిధిలోని భేతెల్ చర్చి సమీపంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పులివెం దుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి వార్డులోని పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్ డబ్బుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నెలలో ఒకటవ తేదీ ఖచ్చితంగా ప్రతి ఇంటికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయు లకు కానీ ప్రభుత్వ ఉద్యోగస్తులకు కానీ నెలకు జీతము సరిగా ఇచ్చే వారు కాదని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి , పెన్షన్ దారులకు ఒకటవ తారీకు ఉదయాన్నే వారి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం పేద ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరానికి 33 ,000 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి పెన్షన్ ఇవ్వడం జరగడం లేదని ఒక్క మన ఆంధ్రప్రదేశ్లో మాత్రమే కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్క పేద ప్రజలకి అందించడం జరిగిందని ,గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేయడం జరిగిందన్నా రు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వాటన్నిటినీ అధిగమించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నారని అభివృద్ధిలో ముందుకు పోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఖాసిం వలి, విశ్వనాథ రెడ్డి, మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

## -అధైర్య పడవద్దు వైకాపా పార్టీ అండగా ఉంటుంది

## -ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,సింహాద్రిపురం



సింహాద్రిపురం మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం పులివెందుల నియోజకవర్గం ప్రెసిడెంట్ మూల్లా బషీర్ ఇటీవల బెంగళూర్లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని తననివాసంలో విశ్రాంతి తీసు కుంటున్న విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా అధైర్యపడవద్దు పార్టీ అన్ని విధాల ఆదుకుం టుందన్నారు.అనంతరం సుదర్శన్ రెడ్డి కుమారు డు బబ్లు వివాహం ఇటీవల జరింది. వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. కె నజీర్ కిడ్నీ సమస్యతో బాధ పడుతుంటే ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పైడిపాలెంలో ఇటీ వల వైసిపి కార్యకర్త మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భం గా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు వైఎస్ జగన్ 'జగన్ 2.0' పేరుతో కార్యకర్తలకు అండగా ఉండేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన అన్నారు.ఎవరు అధైర్యపడవద్దు రాబోయే కాలం మనదే అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామమోహన్ రెడ్డి (బాబు) వైకాపా నాయకులు కిషోర్ రెడ్డి , అరవిందనాథ రెడ్డి, రాజ గోపాల్ రెడ్డి, రామమోహన్ ఎంపీటీసీ, జాఫర్, ముల్లా, ముజ్బర్, తది తరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి -పులివెందులలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మారెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి పంపిణీ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 23,33,409 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది అన్నారు. సమాజంలోని నిరుపేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె అన్నారు. అనారోగ్య సమస్య లతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడమే కూటమి ప్రభుత్వలక్ష్యమని ఆమె అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం పట్ల లబ్ధిదారులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందేలా చొరవ చూపిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి మందులు పంపిణీ



ప్రజాభూమి, సిద్ధవటం : మండలంలోని మాధవరం–1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కడప ఇందిరానగర్కు చెందిన క్యాన్సర్ బాధితుడు బాబ్జీకి గత ఆరు సంవత్సరాలుగా ప్రతినెలా రూ.2,500 విలువైన మందులు అందజేస్తూ సేవా కార్యక్రమం కొనసాగిస్తున్నారు. సోమవారం సంస్థ సభ్యులు బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన మందులను అందించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, పేదరికం కారణంగా వైద్య ఖర్చులు భరించలేని బాధితులకు చేయూతనందించడం సంస్థ బాధ్యతగా భావిస్తోందన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## - ఫించన్లు అందిస్తున్న హరిప్రసాద్, కుప్పాల



ప్రజాభూమి, సిద్ధవటం: మండల వ్యాప్తంగా సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించారు. మండలంలోని బొగ్గుడివారిపల్లె పంచాయతీ ఆకురోపల్లె ఎస్సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఖజానాపై భారం ఉన్నప్పటికీ ఎన్నికల హామీల మేరకు ప్రతి నెలా ఉదయం నుంచే అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణయ్య, వీఆర్వో రేణుక, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్డ్లో ఏ.ఐ.ఆర్-28 సాధించిన సిద్ధవటం విద్యార్థి సాకేత్



ప్రజాభూమి, సిద్ధవటం: జేఈఈ అడ్వాన్స్డ్-2026 ఫలితాల్లో సిద్ధవటం పట్టణానికి చెందిన ముక్కర సాకేత్ అఖిల భారత స్థాయిలో 28వ ర్యాంకు సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. శ్రీ భారతి హైస్కూల్, సిద్ధవటంలో ప్రాథమిక, ఉన్నత విద్యను అభ్యసించిన సాకేత్ చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదువులో రాణించి ఈ ఘనత సాధించాడు. వంతాటిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి, నిర్మలాదేవి దంపతుల కుమారుడైన సాకేత్ తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, స్వీయ కృషియే కారణమని తెలిపాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు సాకేత్ను అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# నిత్యపూజ కోనకు బస్సు ఏర్పాటు చెయ్యాలని భక్తుల విజ్ఞప్తి

## - భాకరాపేటలో వాహనాల కోసం ఎదురు చూస్తున్న జనం



ప్రజాభూమి, సిద్ధవటం: లంకమల అభయారణ్యంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ నిత్యపూజ స్వామి కోనకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం సందర్భంగా స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులు భాకరాపేట వద్ద వాహనాల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యపూజ కోనకు ప్రతి సోమవారం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు నడపాలని, భక్తుల రాకపోకలకు తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు, స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# వెలుగుపల్లిలో దెబ్బతిన్న సీసీ రోడ్డు..

## - రాత్రివేళ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు దెబ్బతిని రహదారికి అడ్డంగా గోతులు ఏర్పడటంతో రాత్రివేళల్లో ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి అధ్వాన్నంగా మారడంతో పలువురు వాహనదారులు కిందపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని గ్రామస్తులు తెలిపారు. సమస్యను గత ఏడాది నుంచే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి పుల్లయ్యను వివరణ కోరగా, దెబ్బతిన్న రహదారిని ఇప్పటికే పరిశీలించామని, త్వరలోనే మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామస్తులు వెంటనే చర్యలు తీసుకుని రహదారిని సురక్షితంగా మార్చాలని అధికారులను కోరుతున్నారు.

# పట్టణ పరిశుభ్రతలో శభాష్ అనిపించుకున్న మున్సిపల్ కమిషనర్ ముని కుమార్

## జోరు వానలో కూడా ప్రజల ఫిర్యాదులను తక్షణమే స్పందించిన కమిషనర్

ప్రజాభూమి,పులివెందుల



జోరు వానలో కూడా ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ స్థానిక పుల్లారెడ్డి ఆసుపత్రి వద్ద కాలవలో పేరుకు పోయిన వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులతో తొలగింప చేసి ప్రజలతో శభాష్ అనిపించుకున్నా రు .పట్టణంలోని పుల్లారెడ్డి ఆసుపత్రి వద్ద కాలవలో చెత్త,వ్యర్థాలన్నీ పేరుకుపోయి మురికి నీరు అంతా రోడ్డుపై వస్తుండడంతో స్థానికులు మున్సిపల్ కమిషనర్ కు చరవాణి ద్వారా సమా చారాన్ని అందించారు. ప్రజల ఫిర్యాదు మేరకు జోరుగా వర్షం కురుస్తున్న తెల్లవారుజామున 5 గంటలకే పారిశుద్ధ కార్మికులతో కాలువలోని చెత్త, వ్యర్థాలను పూర్తిగా తొలగింప చేసి మురికి నీరు యధావిదంగా పోయే విధంగా చర్యలు చేపట్టారు. ప్రజారోగ్యం దృష్ట్యా వర్షాలు పడేలోపు కాలవలన్నీ శుభ్రం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుపై సత్వరం స్పందించి చర్యలు చేపట్టిన కమిషనర్ ముని కుమార్కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు నటరాజ్,సతీష్ రెడ్డి, కృష్ణార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట మండలం జీవాగ్రం 17వ, ఫ్రీ ఫుట్బాల్ కోచింగ్ క్యాంప్, విజయవంతంగా ముగిసింది





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఫ్రీ ఫుట్బాల్ కోచింగ్ క్యాంపును 15 రోజులు గా, 150 మంది పిల్లలతో బాలికలు 40 మంది హాజరవ్వడం 100 మంది పైగా బాలురు హాజరవ్వడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలియజేశారు. దాతలైనటువంటి పిల్లపాళ్యం మోహన్ రెడ్డి గారికి, అమ్మ ఆగ్రో వారికి , అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వారికి, ఈ తోషిత్ కృతజ్ఞతలు తెలియ జేశారు ,పిల్లలను ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో,కోచింగ్,కి పంపించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .పిల్లలను ట్రైన్ అప్ చేసిన పీఈటీ లకు సీనియర్ కోచ్ దీన దయాకర్ కు, ఏ, ఎస్, ఐ ఉమా ,దీపక్ బాబు, సతీష్, శ్రీపతి, సుమన్ స్వామిదాస్, నికిల్ సన్నీ,నవీన్, మౌర్య, భావేష్, వినోద్, ప్రభుదాస్, చింటూ, సంపత్, ప్రేమ్, తదితరులు పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడంలో, సహకరించిన వీరికి (జె,ఫ్,ఏ )తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ తిరుపతి, కార్యక్రమంలో పాల్గొన్న, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.

స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ తిరుపతి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని ఎల్ ,ఎస్ నగర్ ప్రాంతం లో నిర్వహించిన, మెగా పారిశుధ్య కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, స్థానిక ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు, బిజెపి నాయకుడు భాను ప్రకాష్ రెడ్డి,మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పాల్గొన్నారు.

## విట్టయ్యపాలెం గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మతల్లి తిరనాళ్ళు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

శ్రీ మహాలక్ష్మమ్మకు అంబళ్ళు శ్రీ అంకమ్మ తల్లికి పొంగల్లు గ్రామ పొలిమేరల్లో కొలువై ప్రజలను కాపాడే పొలిమేర దేవతలుగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంకమ్మ తల్లి శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం విఠయ్యపాలెం గ్రామంలో ప్రతి సంవత్సరం జరిగే అంకాలమ్మ తిరనాళ్ళు ఈ యేటా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు...గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్దలతో గ్రామం నడిమధ్యలో వెలసిన పోలేరమ్మ తల్లి రూపమైన వేప చెట్టుకి ఎంతో మహిమ గల మహాలక్ష్మమ్మ కు ఆదివారం ఉదయం మేళా తాళలతో డప్పుల చప్పుళ్లతో ఆట పాటలతో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగాబాణాసంచా కలుస్తూ పిల్లలు పెద్దలు యువకులు పసుపు కుంకుమ లతో చీర సారేల తీసికుని అంబళ్లు ఎత్తుకుని ఊరేగింపుగా వచ్చి ఆదేవతకు మొక్కులు చెల్లించి నయావేద్యం సమర్పించారు... తదుపరి సాయంత్రం ఊరికి ఎగువ బాగానా కొలువున్నటువంటి ఎంతో మహిమ శక్తి గల గ్రామదేవత ( వేప చెట్టు )అంక్కమ్మ తల్లికి పొంగల్లు పొట్టేలు సమర్పించి ఆ దేవతకు మొక్కలు చెల్లించుకున్నారు ఈ జాతరలో తమ తమ బంధువులు చుట్టాలు చుట్టూ ప్రక్కల గ్రామస్తులు పాల్గొని గ్రామ దేవతలు అయినటువంటి మహాలక్ష్మమ్మ ను అంకమ్మ తల్లులను దర్శించికొని మొక్కులును తీర్చుకొని తమకోర్కెలు నెరవేరేల దీవించాలని కోరుకున్నారు..

## గ్రామీణ ప్రాంతాల పేదప్రజల ఆరోగ్య సంరక్షణకే ఉచిత వైద్య శిబిరాలు- డాక్టర్ ఉదయ భాస్కర్

### అనుపల్లెలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం

గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కే ఉదయ్ హెలియాస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ ఉదయ భాస్కర్ తెలిపారు. ఆదివారం మండలంలోని అనుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, న్యూరాలజీ, క్రిటికల్ కేర్ తదితర విభాగాలకు చెందిన వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. పలువురు రోగులకు ఉచితంగా రక్తపోటు, షుగర్ తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డా. ఉదయ భాస్కర్. డాక్టర్ లోకేశ్వర్ ప్రసాద్, డాక్టర్ హరిక లు పాల్గొని ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేయించినందుకు ప్రజలు ఉదయ్ హెలియాస్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల డాక్టర్ మునుస్వామి దుర్మరణం తీరని లోటు, ప్రగాఢ సంతాపం

### డాక్టర్ మునుస్వామి పార్థవదేహానికి ఘన నివాళులు.



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

తిరుపతి స్విమ్స్ అత్యవసర విభాగంలో విధులు నిర్వహించే సీనియర్ వైద్యులు, పేద ప్రజలకు విశిష్ట వైద్య సేవలు అందించే పేదల డాక్టర్ మునుస్వామి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం తీరని లోటు బాధాకరమని మాజీ మంత్రి పరసారత్నం, ఎంఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబులు పేర్కొన్నారు. ఆదివారం మునుస్వామి స్వగ్రామమైన తడ మండలం, మాంబట్టు గ్రామానికి కారులో వెళుతుండగా సూళ్లూరుపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం విషాదకరమన్నారు. స్థానిక ప్రజలు డాక్టర్ మునుస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాలని తెలియగా ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మాంబట్టు గ్రామంలో డాక్టర్ మునుస్వామి పార్థువదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బాబుయాదవ్, ఉమాపతిరావు, సమరసింహారెడ్డి నివాళులర్పించారు.

## చంద్రగిరి మండల వైఎస్ఆర్‌సీపీలో తీవ్ర విషాదం..!

- అగరాల తాజా మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి హఠాన్మరణం
- గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించిన కుటుంబీకులు
- హుటాహుటిన స్విమ్స్‌కు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించిన స్విమ్స్ వైద్యులు
- భౌతికకాయాన్ని అగరాలకు తీసుకువెళ్లిన కుటుంబీకులు





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.. పార్టీలో యాక్టీవ్‌గా పనిచేస్తూ అగరాల పంచాయతీకి సర్పంచ్‌గా సేవలు అందించిన టి.భాస్కర్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు.. సోమవారం ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబీకులు హుటాహుటిన స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పర్యవేక్షించగా అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హుటాహుటిన స్విమ్స్ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడి వైద్యులతో మాట్లాడగా ఆసుపత్రికి వచ్చేలోపు మరణించారని చెప్పడంతో భాస్కర్‌రెడ్డి భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం అగరాలకు తరలించారు. మృత దేహం వెంట అగరాలకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని చూడగానే కుటుంబీకులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. తమకు దిక్కెవ్వరు అంటూ బోరున విలపించారు. ఆ కుటుంబ సభ్యులను ఓదార్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భాస్కర్‌రెడ్డి మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబ సభ్యులకు తాము తోడుగా నిలబడతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి భాస్కర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

**సాయంత్రం 4గంటలకు అంత్యక్రియలు :** అగరాలలో తాజా మాజీ సర్పంచ్ టి.భాస్కర్‌రెడ్డి అంత్యక్రియలు సోమవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్నట్టు కుటుంబీకులు తెలిపారు. అగరాల బ్రదర్స్‌గా మండలం మొత్తం పిలిచే వారిలో ఒకరు అనంతవాయువులో కలసిపోవడం పట్ల వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. భాస్కర్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు తరలిరానున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించిన రెడ్డి వారి గురువారెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

సోమవారం ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామం మరియు ఎస్సీ కాలనీ నందు కోబాక గ్రామం నందు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి ఆ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు. నాయకత్వంలో పేదలకు ఆనాడు ప్రతిపక్షంలో పెన్షన్ 4000 చేస్తామని సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన హామీ మేరకు సుమారు 63 లక్షల మందికి ప్రతి నెల 2700 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ఈ 24 నెలలకాలంలో 70 వేల కోట్లను ఒక సంక్షేమానికి ఖర్చు పెట్టినటువంటి సంక్షేమ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అన్నారు అదేవిధంగా ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ పెంపుదల తల్లికి వందనం 67 లక్షల 25 వేల మందికి పదివేల కోట్లు ఖర్చు పెట్టడం ఉచిత బస్సు ప్రయాణం శక్తి పథకాన్ని ఏర్పాటు చేయడం సంవత్సరానికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా 2670 కోట్లు ఖర్చు చేయడం అదేవిధంగా యువ గళం స్ఫూర్తిదాత మంత్రి నారా లోకేష్ జవాబుదారీగా పనిచేస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన భాగంగా పెట్టుకుని మరి ఆనాడు సూపర్ సిక్స్ లు ఇచ్చిన మీ మేరకు ఈరోజు జాబ్ క్యాలెండర్లను రెండు దఫాలుగా రిలీజ్ చేయడం దాంట్లో భాగంగా సుమారు పదహారువేల డీఎస్సీ టీచర్ ఉద్యోగాలను పారదర్శకంగా జవాబుదారీగా భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి నారా చంద్రబాబు నాయుడికి కి నారా లోకేష్ కి దక్కుతుందన్నారు గత ప్రభుత్వాలకు భిన్నంగా గత 19 24 మధ్య పరదాలు కట్టుకొని తిరిగినటువంటి ముఖ్యమంత్రులు చూసాం బటన్ నొక్కి ముఖ్యమంత్రులు చూసాం మరి ఈరోజు వాటికి భిన్నంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ప్రతి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతినెల ఒక నియోజకవర్గంలోకి వెళ్లి అక్కడ పెన్షన్ దారులతో మమేకమై స్వయంగా అందిస్తున్నందుకు నిదర్శనమే ఈ మాసంలో కూడా తుని నియోజకవర్గానికి వెళ్లినటువంటి ప్రజా ప్రభుత్వాన్ని నడిపేటటువంటి ప్రజల మధ్య ఉండేటటువంటి నాయకుడు నారా చంద్రబాబునాయుడు. అనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేస్తున్నామని గురవారెడ్డి అన్నారు సంపద సృష్టించి పెట్టుబడులు తీసుకొచ్చి మనకోసం మన భవిష్యత్తు కోసం నిరంతరం తపనపడేటటువంటి నారా చంద్రబాబు నాయకత్వాన్ని మీరందరూ ఆశీర్వదించాలని కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు మన్న సముద్రం టిడిపి నాయకుడు సదా శంకర్ నాయుడు సీనియర్ నాయకుడు కోపాక మాజీ సర్పంచ్ సూర్యనారాయణ పార్టీ నాయకులు నారాయణ శెట్టి మోహన్ మునిరత్నం రెడ్డి కృష్ణారెడ్డి భరత్ నాయుడు వెంకటేష్ చైతన్య వీఆర్వో మనీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోహినీ మూర్తిగా భక్తులను మంత్రముగ్ధులను చేసిన కల్యాణ శ్రీనివాసుడు

### పల్లకీ సేవలో ఆధ్యాత్మిక పరవశం..





ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం స్వామివారు మోహినీ అలంకారంలో పల్లకిపై దివ్యంగా విహరించి భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 8 గంటలకు గ్రామ వీధుల్లో విహరించిన స్వామివారు భక్తులను అనుగ్రహిస్తూ కటాక్షించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో గోవింద నామస్మరణ చేస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని పులకించిపోయారు.

**మోహినీ అవతార మహిమ :** అసురులను మోహింపజేసి దేవతలకు అమృతాన్ని అందించేందుకు శ్రీమహావిష్ణువు మోహినీ అవతారాన్ని ధరించినట్లు పురాణాలు వివరిస్తున్నాయి. మోహినీ అలంకారంలో శ్రీనివాసుని దర్శించుకున్న భక్తులు మాయా బంధాలను అధిగమించి ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలనే సందేశాన్ని ఈ అవతారం అందిస్తోంది.

**రాత్రికి గరుడవాహన సేవ :** బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహన సేవ సోమవారం రాత్రి 7 గంటల నుంచి జరగనుంది. గరుడునిపై కొలువుదీరే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సత్యవేడులో "అన్నక్యాంటీన్" ప్రారంభోత్సవానికి సిద్ధం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడులో అన్నక్యాంటీన్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. పేదలు సామాన్యులు పస్తులు లేకుండా నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని,అల్పాహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో టిడిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను దశల వారీగా ప్రారంభిస్తుంది. ఈ నేపథ్యంలో సత్యవేడు పట్టణంలో అన్నక్యాంటీన్ భవన నిర్మాణానికి ఏడాది క్రితమే 61 లక్షల రూపాయలను మంజూరు చేసింది. రాష్ట్రస్థాయిలో అన్న క్యాంటీన్ల భవన నిర్మాణాలను ఎన్సిసి కన్స్ట్రక్షన్ చేపట్టింది. ఇందులో భాగంగానే సత్యవేడు పట్టణం వ్యవసాయ శాఖ ఆత్మ భవనానికి పక్కనే స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఐదు నెలల క్రితమే అన్నక్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ క్రమంలో సబ్ కాంట్రాక్టర్ పునీత్ కుమార్ భవన నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణ పనుల్లో భాగంగా 50 అడుగులకు 50 అడుగుల విస్తీర్ణంలో పునాది వేయడంతో పాటు కాంక్రీట్తో పిల్లర్స్ వేసి స్లాబు వేశారు. అనంతరం గోడల నిర్మాణాన్ని పూర్తి చేసి పూత పనులు,అడుగుభాగం టైల్స్తో పటిష్టం చేశారు. ఈ నేపథ్యంలో అన్నక్యాంటీన్ భవన నిర్మాణంలో భోజనం చేయడానికి అనువుగా డైనింగ్ హాలు,వంట గదిని నిర్మించారు. దీంతోపాటు మహిళలకు పురుషులకు,వేరువేరుగా మరుగుదొడ్లు నిర్మించారు. అన్నక్యాంటీన్ భవనానికి చుట్టూ ప్రహరీ గోడను కూడా నిర్మించడంతోపాటు లోపల భాగాన్ని పార్కింగ్ టైల్స్ తో పటిష్టం చేయడం జరిగింది. దీంతో పాటు అద్దాల తలుపులను ఏర్పాటుచేసి అన్ని అంగులతో అన్న క్యాంటీన్ ముస్తాబయింది. కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యమైన భోజనాన్ని,అల్పాహారాన్ని సామాన్య ప్రజలకు అందించనున్నారు. ఈ అన్నక్యాంటీన్కు అక్షయపాత్ర ఆహారాన్ని సరఫరా చేయనున్నట్టు సమాచారం. కాగా ఉదయం 7:30 నుంచి 10:00 వరకు అల్పాహారంలో భాగంగా ఇడ్లీ, పూరీ,పొంగల్ లేదా ఉప్మా వంటివి చట్నీ,సాంబార్‌తో అందించనున్నారు. మధ్యాహ్నం 12:30 నుండి 3:00 వరకు అన్నం,పప్పు,సాంబార్,కూర,పెరుగు,పచ్చడి మధ్యాహ్నం భోజనంగా అందిస్తారు. ఏది ఏమైనా సత్యవేడులో పూర్తయిన అన్నక్యాంటీన్ జూన్ మూడో తేదీన ప్రారంభించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.

## ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పెన్షన్ లు పంపిణీ చేసిన టిడిపి పలుకూరు ముత్యాలయ్య



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

నాయుడుపేట మున్సిపాలిటీ లోని 2వ వార్డు భరత్ నగర్ లో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో భరత్ నగర్ లో పెన్షన్ లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## అగరాల మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి మృతితో విషాదం

### మాజీ సర్పంచ్‌కు చెవిరెడ్డి దంపతుల నివాళులు

### ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

చంద్రగిరి మండలం అగరాల మాజీ సర్పంచ్ తూకేకుల భాస్కర్ రెడ్డి ఆకస్మిక మరణం చెందారు. గుండెపోటుతో సోమవారం ఆయన కన్నుమూయగా గ్రామమంతా శోకసంద్రంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ అగరాలకు చేరుకుని భాస్కర్ రెడ్డి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. చెవిరెడ్డి దంపతులు గ్రామానికి చేరుకున్న వెంటనే అక్కడ భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి సోదరుడు దేవరాజులు రెడ్డి కన్నీటి పర్యంతమై చెవిరెడ్డిని కౌగిలించుకుని విలపించగా, అక్కడున్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సైతం కన్నీరు మున్నీరయ్యారు. దీంతో అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి. అనంతరం చెవిరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. భాస్కర్ రెడ్డి గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పేరం నాగరాజు నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం లోని సీతారామపేట,ఆమందురు, ఏర్పేడు, మనసముద్రం , దుగ్గిపేరి పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు. మరియు గాలి కృష్ణవేణీ,గుణా యాదవ్, కె కె రమణ, రాచాటి సుబ్రమణ్యం , వై మనోహర్ నాయుడు ఆ గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ప్రజలందరినీ చల్లగా చూడమ్మా

- భీముని చెరువు ఎల్లమ్మ తిరునాళ్లలో ఎమ్మెల్యే ఆదిమూలం
- ఎల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
- తిరుణాలలో ప్రత్యేక ఆకర్షణగా జడ్పీటిసి కోనేటి సుమన్

ప్రజా భూమి ప్రతినిధి: నారాయణవనం

ఎల్లమ్మ తల్లి నియోజక వర్గంలోని ప్రజలందరిని చల్లంగా చూడాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వేడుకున్నారు. నారాయణవనం మండలం లో తన స్వగ్రామమైన భీముని చెరువు నందు ఎల్లమ్మ తిరునాళ్లు అంగరంగ వైభవంగా జరుగుతోంది.ఆదివారం సాయంత్రం దీక్షాపరులు అగ్నిగుండం ప్రవేశం ను పురస్కరించుకొని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అగ్నిగుండం ప్రవేశ కార్యక్రమంలో అంతా తానై పర్యవేక్షిస్తూ జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రతి ఏట ప్రశాంత వాతావరణంలో ఎల్లమ్మ తిరునాళ్లు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో కంకణం ధరించి ఆదివారం సాయంత్రం అగ్ని గుండం ప్రవేశం చేస్తారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, ఈ ఏడాది కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులన్నీ నిండి అన్నదాత ఇంట ఆనందం



వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం దీక్షాపరులు గోవింద నామస్మరణతో అగ్నిగుండం ప్రవేశం చేశారు. అగ్నిగుండం ప్రవేశం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు షణ్ముగం, లోకనాథం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సమన్ కుమార్, ఆర్ డి ఏకాంబరం, మాణిక్య రెడ్డి, ధర్మలింగం, మోహిద్దీన్, ఆరుముగం, చిన్నదొరై, కే బాబు, రాజేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం

## పోక్సో, సైబర్ నేరాలపై కఠిన చర్యలు -- చిన్నారులతో ముఖాముఖి నిర్వహించిన జిల్లా ఎస్పీ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

మహిళలు మరియు చిన్నారుల భద్రత, సాధికారత, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో తిరుపతి తుడా కచ్చపి ఆడిటోరియంలో తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ హాజరై మహిళలు, విద్యార్థినులు, చిన్నారులను






ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం, పోలీస్ శాఖ అత్యంత కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్, సర్కిల్, సబ్ డివిజన్ పరిధిలో మహిళల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది మహిళలకు భద్రత, చట్టపరమైన హక్కులు, అత్యవసర సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మహిళలు, పురుషులు సమాన అవకాశాలతో ముందుకు సాగినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో మంచి నడవడిక, పరస్పర గౌరవ భావన, బాధ్యతాయుతమైన ఆలోచనలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వాన్ని కూడా అందించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ప్రస్తుతం సైబర్ యుగంలో సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా దుర్వినియోగం కారణంగా మహిళలు, చిన్నారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై పర్యవేక్షణ కల్పించాలని, సాంకేతికతను అవసరానికి మించి వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు భద్రతా యాప్‌లు, టోల్ ఫ్రీ నంబర్లు, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలనే అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో కమిటీలు ఏర్పాటు చేసి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే స్పందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్లు నమోదు చేయడం, కౌన్సెలింగ్ నిర్వహించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎస్పీ చిన్నారులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించి వారి సందేహాలను అడిగి తెలుసుకుని సమగ్ర సమాధానాలు ఇచ్చారు. చిన్నారులు ఉత్సాహంగా వివిధ ప్రశ్నలు అడిగి సంతృప్తికరమైన సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భద్రత, చట్ట అవగాహన, సైబర్ జాగ్రత్తలపై విలువైన సూచనలు చేశారు. మీడియా ద్వారా జిల్లా ప్రజలకు సందేశమిస్తూ మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో తిరుపతి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే వెంటనే డయల్-112 లేదా ఇతర టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రతే తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహరచారి (శాంతిభద్రతలు), డీఎస్పీలు భక్తవత్సలం (తిరుపతి), శ్రీలత (మహిళా పోలీస్ స్టేషన్), డాక్టర్ దుర్గాదేవి (పోలీస్ విభాగం), పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఫిజీషియన్, సీఐలు విక్రమ్ (ఎస్‌బీ), రామకృష్ణ (వెస్ట్), తమిమ్ అహ్మద్ (మహిళా పోలీస్ స్టేషన్) పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులు అశేష సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ - : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం ఆపరేషన్ క్లీన్ స్వీప్ : తిరుపతి ఎం.ఎల్. ఏ ఆరని శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్.ఎస్. నగర్ 22వ డివిజన్‌లో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు తిరుపతి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవిలతో కలసి సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ఒక నెలపాటు నాలుగు బృందాల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిమిత ప్రాంతాలను ఎంపిక చేసి ఇంటెన్సివ్ మోడ్‌లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం చేయడం ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యం అని వివరించారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో సుమారు 25 కిలోమీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్స్, 65 కిలోమీటర్లకు పైగా ప్రధాన కాలువలు ఉన్నాయని, వీటిలో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు.డ్రైనేజీలు మూసుకుపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అలాగే దుర్వాసనలు, కాలనీల్లోకి నీరు చేరడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తాయని చెప్పారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీలను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు అవసరమైన మరమ్మతులు కూడా చేపడుతున్నామని వెల్లడించారు. గత వారం ఒక బృందం ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించగా, రాబోయే రెండు వారాల్లో మిగిలిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పనులు కొనసాగుతాయని తెలిపారు. అయితే పరిశుభ్రత కార్యక్రమం కేవలం కార్పొరేషన్ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, చెత్త వర్గీకరణను 100 శాతం అమలు చేయాలని కోరారు. చెత్తను వేరు చేయకుండా ఇస్తే తిరిగి భారీ చెత్త కుప్పలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. గత రెండు సంవత్సరాల్లో అన్ని మున్సిపాలిటీల పరిధిలోని లెగసీ డంపులను తొలగించామని, ఆ విజయాన్ని కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గత ఏడాది తిరుపతి కార్పొరేషన్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డును సాధించిందని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమిష్టి కృషి వల్లే ఈ గౌరవం లభించిందని,




ఈ ఏడాది కూడా ఉత్తమ స్థానాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ సుమారు రెండు లక్షల మంది ఫ్లోటింగ్ జనాభా తిరుపతికి వస్తున్నప్పటికీ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. శ్రీవారి పాదాల చెంత ఉన్న తిరుపతిని దేశంలోనే ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు సహకరించడం అభినందనీయమన్నారు. స్థానిక శాశనసభ్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరంలోని మురుగు కాలువలు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల ప్రక్షాళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక కాలనీ వాసులతో కలిసి నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం మొదటి వారంలో లక్ష్మీపురం జంక్షన్ చేపల మార్కెట్ పరిసరాల్లో నిర్వహించామని, రెండో వారంలో నగరంలోని కాలువలు, నాలాలు, చెత్తతో బ్లాక్ అయిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత చర్యలు చేపడుతున్నామని చెప్పారు. వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా, కాలుష్యం వ్యాపించకుండా స్టార్మ్ వాటర్ డ్రైన్లలో పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొని నగర వ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. నెల రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి వారం ఒక రోజు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములై నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సరాశివం, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు, కార్మికులు ఎన్ సి సి విద్యార్థులు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే పెన్షన్, అందిస్తున్న కూటమి ప్రభుత్వం : డి, పుష్పనాదన్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మన రాష్ట్రంలో ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చిందంటే చాలు.. వృద్ధులు, పెన్షన్ లబ్ధిదారులందవిరి ఇళ్లలోనూ ఒక పండగ వాతావరణం కనిపిస్తుంది. అవ్వాతాతల ముఖాల్లో ఆ చిరునవ్వులు



చూడడమే మన కూటమి ప్రభుత్వ ఆశయం. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ డి .పుష్పనాథన్ మాట్లాడుతూ, ప్రతినెల,తిరిగేసరికి పెన్షన్ సొమ్ము నేరుగా ఇంటికే అందుతుండడంతో, వృద్ధులు, వికలాంగులు ,వితంతువులు , అవ్వ ,తాతలు,లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ. ప్రజా సేవలో, ప్రజల కష్టసుఖాల్లో, ప్రభుత్వం తోడుగా ఉంటూ. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ,పుష్పనాథన్ , మైనారిటీ నాయకులు నవాబ్, అంబికాపతి, విద్యాసాగర్, ఏలుమలై రెడ్డి, గౌస్, సచివాలయంఉద్యోగి తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా మానవత్వం చాటుకున్న ప్రజాసేవకుడు వంశీ యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు

ఏర్పేడు మండలం కందాడు పంచాయతీ రాచపాలెం గ్రామానికి చెందిన స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీ యాదవ్ తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వంశీ యాదవ్ మాట్లాడు



తూ, వేసవి కాలంలో రక్త నిల్వలు తగ్గిపోతాయని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి కనీసం ముగ్గురు ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జన్మదినాన్ని కేక్ కటింగ్, వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఆదర్శనీయమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, యువత పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన :టిడిపి సీనియర్ నాయకుడు గాలి చలపతి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం లోని సీనియర్ నాయకులు గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్లు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో



వెంకట రెడ్డి, అది రెడ్డి, సచివాలయం సిబ్బంది. నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ...

ప్రజాభూమి ప్రతినిధి గూడూరు

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సోమవారం ఉదయం 10 గంటలకు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సహాయ సహకారాలతో సొంత ఖర్చులతో ప్రతినెల నిరంతరాయంగా కొనసాగిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ షరీనా న్చేతుల మీందగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు నిరుపేదలైన




బాలింతలకు,100 మందికి పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ : దేవుడు ఆశీస్సులతో దాతల సహాయ సహకారంతో అలాగే ఈరోజు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మా కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు మా సభ్యులు సహాయ సహకారాలతోనే ప్రతి నెల క్రమం తప్పకుండా నిరంతరాయంగా హాస్పిటల్ నందు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని నిరుపేదలు ఎక్కడుంటే అక్కడ మా కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని తెలియజేశారు. ఈరోజు,డాక్టర్ షరీనా మాట్లాడుతూ: కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినెల ప్రభుత్వ హాస్పిటల్ నందు క్రమం తప్పకుండా బాలింతలకు, పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం చాలా సంతోషమని దూర ప్రాంతాల నుండి హాస్పిటల్ కి వచ్చే పేద ప్రజలకు ట్రస్ట్ సభ్యుల వారు చేస్తున్న ఇటువంటి సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సమాజ సేవ చేతిలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు,అత్తి మంజూరి గోపాల్ ,సభ్యులు. చవల సురేంద్ర,పెయ్యల రమణయ్య, పర్వతాల రమేష్,ఎస్ కే ముజీఫ్, కోడి శివ,దార్ల,హేమ కుమార్,తదితరులు పాల్గొన్నారు...

# మజ్జిగతో దాహార్తి తీర్చిన గాదంకి టోల్ ప్లాజా సిబ్బంది..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

వేసవి తపంతో విలవిలలాడుతున్న ప్రయాణికులకు గాదంకి టోల్ ప్లాజా యాజమాన్యం చల్లని మజ్జిగను అందజేసి దాహార్తి తీర్చుతున్నారు. చిత్తూరు–మల్లవరం ప్రాజెక్ట్" నేషనల్ హైవే ఇన్ ప్రా ట్రస్ట్" సదరన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్"(ఎన్ హెచ్ ఐ




టి ఎన్ ఎస్ పి పిఎల్) ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ప్రయాణికులకు మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. సామాజిక సేవ లందించడంలో " ఎన్ హెచ్ ఐ టి ఎన్ ఎస్ పి పి ఎల్ " ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలుస్తున్న నేపథ్యంలో ద్విచక్ర వాహన చోదకులకు, ఆటో డ్రైవర్లకు, తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తులకు వేసవి తాపం నుండి ఉపశయనం కల్పించేందుకు మజ్జిగను పంపిణీ చూస్తున్నారు. దీంతో ప్రయాణికులు వీరి సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాదంకి టోల్ ప్లాజా మేనేజర్ సెందిల్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖపట్నం కేంద్రంగా నూతన రైల్వే జోన్ ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వము విశాఖపట్నం కేంద్రంగా రైల్వేను మంజూరు చేశారు. సోమవారం రోజు విశాఖపట్నం జోన్



ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైడు పెన్షనర్లు, రైల్వే సంఘాలు,మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బాలాజీ డివిజన్ ఏర్పాటుకు కూడా చేయాలని,విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ డివిజన్ ఆవశ్యకత గురించి వార్తలు పలుమార్లు ప్రసంగించడం జరిగిందన్నారు. బాలాజీ డివిజన్ ఏర్పాటు వలన రాయలసీమ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది అని మేధావులు, అభిప్రాయపడ్డారు. బాలాజీ డివిజన్ ఏర్పాటుకు, తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్నికి విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ కుప్పాలగిరిధర్, నాగేంద్ర,, బి సుధాకర్, ఎన్ శ్రీనివాసులు, మరియు రేణిగుంట రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ ఎస్ హసన్ సాహెబ్, సెక్రెటరీ జి జయంత్ కుమార్, ట్రెజరర్ ఏ అన్ను, సహాయ కార్యదర్శులు ఏ రవీంద్రబాబు, జ్ఞాన శేఖర్, కే రంగయ్య, ఎస్కే మునీర్ భాష, టి సుబ్రహ్మణ్యం, వి షణ్ముగం, పోసిన వెంకటేశ్వర్లు , నగరం వెంకటరమణ, రేణిగుంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నగేష్, సి, ఆర్, ఎస్, సెక్రెటరీ శ్రీ కె బాబు, సి ఆర్ ఎస్ మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్ కె సదాశివరెడ్డి, చైర్మెన్ కే బాబు మరియు తదితరులు పాల్గొన్నారు. జి జయంత్ కుమార్, సెక్రెటరీ, రైల్వే పెన్షన్ ఆర్ అసోసియేషన్ రేణిగుంట సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి--రక్సౌల్ ఎక్స్‌ప్రెస్‌కు పచ్చజెండా

## ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, డీసీఎం మోహన్ కృష్ణ చేతుల మీదుగా ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి--రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ రైలును సోమవారం తిరుపతి రైల్వే స్టేషన్ 6వ నంబర్ ప్లాట్‌ఫారంపై ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, డీసీఎం మోహన్ కృష్ణ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గుంతకల్ డివిజన్ ఆధ్వర్యంలో రైలు నం. 17433/17434 తిరుపతి--



రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ఉదయం 8.15 గంటలకు రైలు తన తొలి ప్రయాణాన్ని ప్రారంభించింది. గతంలో 07051/07052 ప్రత్యేక రైలుగా నడిచిన ఈ సేవకు ఇప్పుడు శాశ్వత హోదా కల్పించి రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌గా అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరుపతి నుంచి బయలుదేరిన ఈ రైలు రేణిగుంట, కడప, గుంతకల్, రాయచూర్, వికారాబాద్ మార్గాల ద్వారా ప్రయాణించి సికింద్రాబాద్ చేరుకుంటుంది. అనంతరం చర్లపల్లి, కాజీపేట, మంచిర్యాల, బిలాస్‌పూర్, రాంచీ, చిత్తరంజన్ తదితర ప్రధాన స్టేషన్ల మీదుగా సుమారు 2,795 కిలోమీటర్లు ప్రయాణించి రక్సౌల్ జంక్షన్‌కు చేరుకుంటుంది. ఈ రైలు సేవ ప్రారంభంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. ఈ వివరాలను మండల వాణిజ్య అధికారి గుంతకల్, స్టేషన్ డైరెక్టర్ మోహన కృష్ణ వెల్లడించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన జిల్లా కలెక్టర్, తిరుపతి ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని ముత్యాలరెడ్డి పల్లిలో గల దుర్గా నగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., సామాజిక భద్రత కల్పించే ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క జిల్లాకే నెలకు సుమారు రూ.120 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలలో ఒకటని పేర్కొన్నారు. జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచినట్లు తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో 18,303 మంది లబ్ధిదారులకు వివిధ కేటగిరీల కింద ప్రతి నెలా రూ.8 కోట్ల 19 లక్షల మేర పెన్షన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమమని అన్నారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అదనపు ఖర్చులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోలా ఆనంద్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



నేడు రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా జరిగిన ఎన్ టి ర్ సామాజిక భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణలోని పూసల వీధి 18వ వార్డ్ నందు స్థానిక నాయకులు పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉమేష్,గాలి చలపతి నాయుడు, మిన్నలి రవి,వజ్రం కిషోర్,చాన్ బాషా, ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



మన రాష్ట్రంలో ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చిందంటే చాలు.. వృద్ధులు, పెన్షన్ లబ్ధిదారులందరి ఇళ్లలోనూ ఒక పండగ వాతావరణం కనిపిస్తుంది. అవ్వాతా తల ముఖాల్లో ఆ చిరునవ్వులు చూడడమే మన కూటమి ప్రభుత్వ ఆశయం. ఉదయాన్నే 7 గంటలకే శ్రీకాళహస్తి మండలం, నా సొంత గ్రామమైన ఊరందూరులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నాను. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి చేతుల్లో పెన్షన్ డబ్బులు అందజేసి, కాసేపు ఆత్మీయంగా ముచ్చటించాను. నెల తిరిగేసరికి పెన్షన్ సొమ్ము నేరుగా ఇంటికే అందుతుండడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ.. మన నియోజకవర్గ సంక్షేమమే ధ్యేయంగా నా ప్రయాణం నిరంతరం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు అక్షంతల కృష్ణ యాదవ్. మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు. కాపు గున్నేరు సహకార బ్యాంకు చైర్మన్ బత్తిరెడ్డి .సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జలధార--జలహారతి పనులు, పెన్షన్ పంపిణీపై ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ఎంపీడీవో వెంకట రత్నమ్మ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు ముందుగా పల్లమాల గ్రామ పంచాయతీలో చేపడు తున్న జలధార--జలహారతి పనులను తనిఖీ చేసి, పనుల పురోగతి, నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు తాగునీటి సౌకర్యాలు మెరుగుపడేలా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని పర్లపల్లి సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో, సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రామంలో ఇంటి నుంచి ఇంటికి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించి, పారిశుధ్య నిర్వహణపై ఆరా తీశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం పనితీరును తనిఖీ చేసి, ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. మండలంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పేర్కొన్నారు.

# నగరపాలక సంస్థకు 28వినతులు

## -ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 18 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా పిఎస్ 4 వెనుక వీధిలో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కొంకచెన్నయ్య గుంట లో నీటి కనెక్షన్లు ఇచ్చి, రోడ్లు వేయాలని, గోదా దేవి 80 అడుగుల మార్గంలో 9సెంట్లు పార్క్ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్ వద్ద ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న అనధికారిక షాపులు తొలగించాలని, కొరమేను గుంటలో మట్టి రోడ్డు గుంతలమయం అయినది బాగుచేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, చిన్న బజార్ వీధిలో పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్టు తొలగించాలని, పోస్టల్ కాలనీ లో ప్రజల అవసరార్థం బోర్ వేయించాలని, రెడ్డి అండ్ రెడ్డి కాలనిలో భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు ఉన్నారు.

# మేకనూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు మండలం :- ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మేకనూరు గ్రామం నందు లబ్దిదారులకు పెన్షన్ అందించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మాట్లాడుతూ. పంచాయతీ నందు 424 మందికి పెన్షన్ అందిస్తున్నాం. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దాదాపుగా పదిమందికి 5,50,000 అందించాము. ఎం ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్టే కాలనీ వరకు 30 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మించాము. 15 ఫైనాన్స్ నిధులతో ఎనిమిది లక్షలతో త్రాగునీటి పైపులైన్ నిర్మించాము. 24 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను నిర్మించాము. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం లో ఒక అభివృద్ధి పని కూడా ఈ పంచాయతీలో జరగలేదు అని అన్నారు.

# సంక్షేమం - ఎన్డీయే తోనే సాధ్యం! -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజాభూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి టౌన్

సంక్షేమానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తూ పేదవారి బాగోగులు చూడటమే అసలైన రాజకీయంగా చెప్పడమే కాకుండా, చేతల్లో చేసి చూపుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం సాధ్యం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి పట్టణం,పూసల వీధిలో ఎన్డీయే కూటమి నాయకులు... వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగు దేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛను పంపిణీ చేయడం జరిగింది.

**కేంద్రం సహకారం మరువలేనిది**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సియం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఒక పక్క రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, మరో పక్క రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో కేంద్ర పథకాలను పునరుద్ధరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కు సరైన సమయంలో తగినంత సహకారం అందించిన నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

**దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం "ఎన్టీఆర్ భరోసా పెన్షన్"**

భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎక్కడా అమలు చేయని రీతిలో సామాజిక భద్రతా పింఛను అత్యధికంగా పంపిణీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నార్తుల సంక్షేమానికి ఏ విధంగా నిబద్ధతతో పనిచేస్తున్నది తెలుస్తున్నది అని, దానిలో భాగంగానే ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఉదయం ఆరింటి కల్లా ప్రారంభమైంది అని తెలిపారు. జూన్ నెలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి రూ.2,728 కోట్లు విడుదల చేయడమే కాక, జూన్ నుంచి 5,606 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేసిందని, ఇప్పటి వరకు సామాజిక భద్రతా పెన్షన్ల కోసం రూ.65,886.57 కోట్లు విడుదల చేసిన సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క 'మొదటి ప్రాధాన్యత పేదల సంక్షేమం' అని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద కుమార్ కొనియాడారు.





**'సంక్షేమం - అభివృద్ధి' - శాంతిభద్రతల సంరక్షణతోనే సాధ్యం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చూసి జగన్ రెడ్డి మరియు అతని బృందం ఓర్వలేక చౌకబారు విమర్శలకు దిగుతోందని, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు, ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసంతో మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు రావడం నచ్చని అరాచకవాదులు వైసిపి వారు అని, ఇందులో భాగంగానే ఇప్పుడు నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం ఘటనను టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని చలపతి నాయుడు విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించి, వేలాది మందికి ఉపాధ్యాయులుగా అవకాశం కల్పిస్తే, ఇప్పుడు వైసీపీ నేతలు డీఎస్సీ నియామకాలలో అక్రమాలు జరిగాయని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని చలపతి నాయుడు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గాలి చలపతి నాయుడు, మిన్నల్ రవి, కోలా ఆనంద్, డా.యం.ఉమేష్ రావు,వజ్రం కిషోర్,చాంద్ బాషా,బి.గిరిధర్,కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐషర్ కంపెనీకి చెందిన ట్రాక్టర్ ను అపహరించిన నిందితులను అరెస్టు రిమాండ్ కు తరలింపు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి మండలం, అరవకొత్తూరు గ్రామానికి చెందిన రైతు మునివేలు , తన గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్ సమీపంలో పార్క్ చేసి ఉంచిన ఐషర్ కంపెనీకి చెందిన ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని దాని విలువ సుమారు 4,50,000/- అని ఫిర్యాదు చేయగా,



ఆ మేరకు శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడమైనది. ఈ కేసును తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి డీఎస్పీ పర్యవేక్షణలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేపట్టిన శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు, ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ట్రాక్టర్ దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడమైనది. అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు: 1. విన్నమాల చంద్రశేఖర్ (29 సంవత్సరాలు), తండ్రి: చంగయ్య, నివాసం: వెదురుపట్టు గ్రామం, దొరవారిసత్రం మండలం. 2. మద్దెల సుధీర్ (22 సంవత్సరాలు), తండ్రి: మురగయ్య, నివాసం: పుత్తేరి గ్రామం, బి.ఎన్. కండ్రిగ మండలం. నిందితుల వద్ద నుండి అపహరించబడిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకోవడమైనది. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నాము. ఈ కేసులో ప్రతిభ చూపించిన ఇబ్బంది పిసిఎస్ అరుణ్ కుమార్, ధనుంజయ , భాను తేజ లను ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేటీ రోడ్డుపై జమ్ము గడ్డి వల్ల ప్రమాదాల ముప్పు

## -- ప్రజా సమస్య పరిష్కార వేదికలో వినతి

ప్రజాభూమి ప్రతినిధి,
బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని కేటీ రోడ్డుపై జమ్ము గడ్డి పూత గాలులకు ఎగిరి రహదారిపై పడుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్య పరిష్కార వేదికలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం బి.ఎన్. కండ్రిగ మండల ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల ప్రజల తరఫున నాయకులు వినతిపత్రం సమర్పించారు. కేటీ రోడ్డు సమీపంలో ఉన్న జమ్ము గడ్డి పూతలు బలమైన గాలులకు ఎగిరి రహదారిపై పడుతుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. వాహనదారులు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి జమ్ము గడ్డిని తొలగించడం లేదా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి ప్రమాదాలను నివారించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వై. చెంచురామా నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ సి. మునిచంద్ర నాయుడు, సుధాకర్ నాయుడు, విజయ్, సురేష్ నాయుడు, బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు. జనహితం కోసం ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం అంటూ నాయకులు పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 315 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి-:జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని



తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ 187, సర్ఫ్ 15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 6, హోంశాఖ 25, పంచాయతీరాజ్ 18, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 1, ఎస్ ఎస్ ఎల్ ఆర్ 12, రూరల్ డెవలప్మెంట్ 4, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 1, ఏపీఎస్పీడీసీఎల్ 3, ఏపీఎస్ఆర్టీసీ 1, సివిల్ సప్లై 2, తుడా 4, గ్రౌండ్ వాటర్ 1, స్కూల్ ఎడ్యుకేషన్ 5, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ 10, నీటి వనరులు 2, ఉద్యాన శాఖ 3, డిజేబుల్ వెల్ఫేర్ 2, ఫ్యామిలీ వెల్ఫేర్ 2, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ 1, మత్స్యశాఖ 2, సాంఘిక సంక్షేమ శాఖ 1, వ్యవసాయ శాఖ 1, దేవాదాయశాఖ 1, ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యు ఆర్ 1 మొత్తం 315 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# వ్యవసాయ, పాడి, ఆక్వా రంగాలను దెబ్బతీసే

**అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి - సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



వ్యవసాయ, పాడి, ఆక్వా రంగాలను దెబ్బతీసే అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం నాడు గూడూరు రిటైర్డ్ అధికారుల భవనం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య మాట్లాడుతూ దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకవర్గాలు సంక్షోభంలోకి నెడుతున్నాయని విమర్శించారు. రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు లేక, అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రతిరోజు 31 మంది రైతులు ఆత్మహత్యలు పాలవుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో సుమారు 1,40,000 మంది రైతులు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి కేంద్రం పూనుకుందని దుయ్యబట్టారు. 2026 ఫిబ్రవరిలో అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందం దేశద్రోహకరమని, ఆహార భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ఈ ఒప్పందంతో వ్యవసాయ, పాడి, ఆక్వారంగాలు, రైతాంగం మరింత సంక్షోభంలో పడతాయని అన్నారు. ఈ ఒప్పందం అసమాన ఒప్పందమని అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 45 లక్షల కోట్లు (500 బిలియన్ డాలర్లు) విలువైన అమెరికా వస్తువులు మన దేశంలోకి దిగుమతి కానున్నాయని, వాటిపై దిగుమతి సుంకం లేదని, కానీ మన దేశ వస్తువులు అమెరికాలో అమ్మాలంటే మాత్రం 15% సుంకాలు చెల్లించాలని అన్నారు. అంతేకాకుండా రష్యా నుండి తక్కువ ధరకు వస్తున్న ముడి చమురు దిగుమతులపై కూడా అమెరికా ఆంక్షలు విధించిందని తెలిపారు. అమెరికా నుండి సోయాబీన్ ఆయిల్, సోయాబీన్ చెక్క దిగుమతి కానుందని, దీనితో సోయాబీన్ పండించే మన దేశ 40 లక్షల రైతు కుటుంబాలు ఏం కావాలని ప్రశ్నించారు. పత్తిపై ఉన్న 11% దిగుమతి సుంకాన్ని కేంద్రం రద్దు చేయడంతో విదేశీ పత్తికి గేట్లు బార్ల తెరవడంతో మన పత్తి రైతులు సుమారు 36,518 కోట్లు నష్టపోయారని అన్నారు. సోయాబీన్, పత్తి, చెరకు, మొక్కజొన్న, యాపిల్, డ్రై ఫ్రూట్స్, పప్పు ధాన్యాలు పండించే రైతులు, పాడి, ఆక్వారంగ రైతులు ఈ ఒప్పందంతో తీవ్రంగా నష్టపోతారని, వెంటనే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని డి పి పోలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అమెజాన్, బేయర్ వంటి కంపెనీలు విత్తన వ్యాపారాన్ని తమ గుప్పెట్లోకి తెచ్చుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చంగల్ రావు ,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శి డి నవకోటి,ఎం అనిల్,నాయకులు రత్నయ్య లు పాల్గొన్నారు.

# శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి, మీ సేవలు చిరస్మరణీయం... - జిల్లా ఎస్పీ తుషార్ డూడి

- మే నెలలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులు, ఒకరు జిల్లా పోలీసు కార్యాలయ క్లర్క్ మరియు ఇద్దరు హోంగార్డ్ లను ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ అధికారులు.
- సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందడం అభినందనీయం.
- ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.
- కేవలం కుటుంబ సభ్యుల సహకారంతో మీరు ఇన్ని సంవత్సరాలు దిగ్విజయంగా విధులు నిర్వహించారు.
- పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.
- ఎటువంటి అవసరమైన సంప్రదించండి... ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తాం...- జిల్లా ఎస్పీ

ప్రజాభూమి ప్రతినిధి: చిత్తూరు





దాదాపు 43 సం. పాటు అంకిత భావంతో అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. దాదాపు 43 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో అందించిన సేవలను పోలీసులు ఎప్పటికీ మరిచిపోలేరు. ఇలాంటి సేవామూర్తులు పోలీస్ కుటుంబానికి ప్రేరణాత్మకులు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేయడం ఎప్పుడూ సవాళ్లతో కూడుకున్నది. విధి నిర్వర్తనలో కుటుంబ జీవితాన్ని త్యజించి, నిబద్ధతతో ప్రజాసేవలో కొనసాగడం సాధారణ విషయం కాదు. అప్పటి పరిస్థితుల్లో కుటుంబానికి దూరంగా ఉండి సేవ చేయడం, విధి పట్ల చూపిన ఆ త్యాగం ఎంతో గొప్పది. కొన్ని సందర్భాల్లో మంచిగా చేసిన పనులకూ తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితులు వస్తాయి. అయినప్పటికీ చూపిన దృఢ నిశ్చయం మరియు నిబద్ధత మీ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయి. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, ఆనంద సుఖాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పదవీ విరమణ తరువాత కూడా మీరు పోలీస్ కుటుంబంలో భాగమే. ఎలాంటి సమస్య వచ్చినా ఎప్పుడైనా సంప్రదించవచ్చు. మీ భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎప్పటికీ మీ వెంటే ఉంటుందని హృదయపూర్వకంగా తెలియజేస్తున్నాను," అని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ లు మాట్లాడుతూ... దాదాపు 43 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో పోలీసు శాఖకు సేవలందించడం అరుదైన విషయం అని పేర్కొన్నారు. విధి నిర్వర్తనలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి ప్రజాసేవకు ప్రాధాన్యం ఇచ్చిన తీరు ప్రతి పోలీసు సిబ్బందికీ ఆదర్శప్రాయమని అన్నారు. వారి సేవా ప్రయాణం యువ పోలీసు సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని, పదవీ విరమణ అనంతరం కూడా వారి అనుభవం పోలీస్ కుటుంబానికి మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఆయురా రోగ్యాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ, ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని హృదయపూర్వకంగా తెలియజేశారు.



పోలీస్ గెస్ట్ హౌస్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు మే నెలలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులు, ఒకరు జిల్లా పోలీసు కార్యాలయ క్లర్క్ మరియు ఇద్దరు హోంగార్డ్ లను ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను మరియు విలువైన బహుమానాలను అందచేశారు. సన్మాన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఇద్దరు హోం గార్డ్లకు, జిల్లా హోం గార్డ్లు ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వగా, ఆ మొత్తం నుండి ఒక్కొక్కరికి రూ. 3,50,000 విలువైన చెక్కులను అందజేశారు. మమ్మల్ని ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమని ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారి కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పాటు నాన్ కేడెర్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు, ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ దేవదాస్, ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష, ఆర్.ఐ.లు చంద్రశేఖర్, సుధాకర్, వీరేశ్, పోలీస్ కార్యాలయం ఏవో నాగభూషనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై దాడి

## - పరారీలో ఉన్న మరో ఇద్దరు ముద్దాయిల అరెస్ట్.

ప్రజా భూమి ప్రతినిధి: బంగారుపాళ్యం



జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు, బాలికల హక్కులకు భంగం కలిగించే అక్రమ కార్యకలాపాలు మరియు ాజూచీణు చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు మరియు పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ పర్యవేక్షణలో అక్రమంగా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసిన బంగారుపాలెం ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు. ఇప్పటికే బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెంబర్ .72/2026 ఖ/ సెక్షన్. 318(2), 319(2), 61(2)(ఖ), 49 తీ/ష 3(5) దీచీా మరియు సెక్షన్.23, 25ాజూచీణుాాష్‌--1994 కేసులో 30-05-2026 తేదీన నిర్వహించిన దాడిలో నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి స్కానింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో పరారీలో ఉన్న ఏ -1 బి. సుధాకర్ రెడ్డి మరియు ఏ -3 సి. నాగరాజు గురించి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఉదయం బంగారుపాళ్యం పోలీసులు ప్రత్యేక గాలింపు చేపట్టి ఇద్దరిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగింది. దీంతో ఈ కేసులో మొత్తం ఆరుగురు ముద్దాయిలు అరెస్ట్ చేయబడ్డారు. దర్యాప్తులో నిందితుల పాత్రలు ఈ విధంగా బయటపడ్డాయి: ఏ -1 బి. సుధాకర్ రెడ్డి, చిత్తూరు టౌన్ ఈ ముఠాకు ప్రధాన నిర్వాహకుడు. గర్భిణీ స్త్రీలకు అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఉపయోగించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని కొనుగోలు చేసి, మిగతా నిందితులతో కలిసి మొత్తం వ్యవహారాన్ని నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఒక్కో గర్భిణీ స్త్రీ నుండి సుమారు రూ.10,000/- వసూలు చేసినట్లు తెలిసింది.ఏ -3 సి. నాగరాజు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన గర్భిణీ స్త్రీలను ఫోన్ ద్వారా సంప్రదించి బంగారుపాళ్యంకు రప్పించిన వ్యక్తి. స్కానింగ్ చేయించుకోవాలనుకునే వారిని నిందితులతో కలిపి పంపించేవాడు. దర్యాప్తులో భాగంగా 14 మంది గర్భిణీ స్త్రీలను బాధితులుగా గుర్తించి వారి వాంగ్మూలాలు నమోదు చేయడం జరిగింది. నిందితులు తమ వద్ద అనుమతి పొందిన స్కానింగ్ కేంద్రం ఉన్నట్లు నమ్మబలికి మోసపూరితంగా డబ్బులు వసూలు చేసి ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లు తేలింది.ఈ కేసులో ఉపయోగించిన ఒక అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రం మరియు ఒక ప్రయాణికుల ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితులందరినీ కోర్టులో హాజరుపరచడం జరిగింది. కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై మరింత దర్యాప్తు కొనసాగుతుంది.

# రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుకావడం హర్షనీయం: బుజ్జిబాబు నాయుడు..!

## పాకాల రైల్వే స్టేషన్ ఆవరణలో కొబ్బరికాయలు కొట్టి సంతోషాన్ని వ్యక్తం చేసిన ప్రజలు..




ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల రైల్వే స్టేషన్ ఆవరణలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కావడం పట్ల బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి అధ్యక్షులు సూరినేని బుజ్జిబాబు నాయుడు సోమవారం కొబ్బరికాయలు కొట్టి,మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో చిత్తూరు,రేణిగుంట,తిరుపతి రైల్వే స్టేషన్,అలిపిరి,తిరుచానూరు రైల్వే స్టేషన్,కోడూరు వద్ద దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ పూజలు చేసి,టెంకాయలు కొట్టి సంతోషం వ్యక్తం చేశారు.పాకాల రైల్వే జంక్షన్ ఆవరణలో వినాయకుని చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేసి,టెంకాయలు కొట్టి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సూరినేని బుజ్జిబాబు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని తెలియజేశారు.దీంతో రైల్వే జోన్ ఏర్పాటు కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. అదేవిధంగా బాలాజీ రైల్వే డివిజన్ పేరుతో ఐదవ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు అవసరమైన స్థలం పాకాలలో సుమారు 314 ఎకరాలు పై చిలుక ఉన్నదని తెలియజేశారు.రైల్వే డివిజన్ ఏర్పాటు అయితే తిరుపతి జిల్లా వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని,అదేవిధంగా పాకాలలో కూడా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని,ఆదాయం పెరిగి అభివృద్ధి చెందుతుందని చెప్పారు.బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు అయ్యేవరకు తమ ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు.ప్రస్తుతం రైల్వే డివిజన్ ఏర్పాటు కోసం శాంతియుతంగా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని,ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని త్వరగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలన్నారు.లేనిపక్షంలో బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు అయ్యే వరకు తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో టి.ఆర్.సి సురేంద్రబాబు,ఎల్.వి బాబు,ఎల్.బి నిఖిల్ చౌదరి,ఆర్.వి ప్రసాద్,రాధాకృష్ణ,మందలపు వెంకటేష్ బాబు,మచ్చా వేణుగోపాల్ నాయుడు,దేవరింటి మోహన్ చౌదరి,బుజ్జి,సుబ్రహ్మణ్యం,కృష్ణమూర్తి,రవిచంద్ర,ప్రసాద్ రావు,అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# వాకాడులో విలేజ్ సెన్సస్ ఎన్యూమరేషన్ పనుల తనిఖీ

## - తహసీల్దార్ సయ్యద్ ఇగ్బాల్





ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలో జరుగుతున్న విలేజ్ సెన్సస్ ఎన్యూమరేషన్ పనులను వాకాడు తహసీల్దార్ సయ్యద్ ఇగ్బాల్ పరిశీలించారు. గ్రామంలో ఇంటింటి సర్వే ప్రక్రియ, వివరాల నమోదు,ప్రజల సమాచారం సేకరణ విధానంపై అధికారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బంది పనితీరును పరిశీలించిన తహసీల్దార్, ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామస్తుల సహకారంతో సెన్సస్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

# తొండవాడలో 'యాంటీ మలేరియా మాసం' ప్రారంభం..!

**-- 2030 నాటికి మలేరియా రహిత భారతదేశమే లక్ష్యం: మండల అధికారి డా. కుసుమ. -- ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు..**

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :





చంద్రగిరి మండల వైద్యాధికారి డా. కుసుమ ఆదేశాల మేరకు జూన్ 2026 'యాంటీ మలేరియా మాసం' పురస్కరించుకుని తొండవాడ గ్రామంలో మలేరియా నివారణ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభానికి ముందు, మలేరియా వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉండే జూన్ నెలను 'యాంటీ మలేరియా మాసంగా' నిర్వహిస్తారని వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. 2026 సంవత్సరానికి గాను డ్రై వెన్ టు ఎండ్ మలేరియా (మలేరియా నిర్మూలన దిశగా ముందుకు సాగుదాం -- ఇప్పుడు మనకు సాధ్యం, ఇప్పుడు మనం చేయాల్సిందే) అనే ప్రత్యేక థీమ్‌తో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం 2030 నాటికి దేశంలో స్వదేశీ మలేరియా కేసులను శూన్యానికి చేర్చి, మలేరియా రహిత భారతదేశాన్ని సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

నిర్వహించబోయే ముఖ్య కార్యాచరణలు:- అవగాహన మరియు పరీక్షలు: గ్రామీణ ప్రాంతాల్లో ర్యాలీలు, జానపద ప్రదర్శనలు, పాఠశాల కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తారు. ప్రతి జ్వరం కేసును తప్పనిసరిగా పరీక్షించి, తక్షణమే చికిత్స అందిస్తారు. కీటకనాశక మందులతో శుద్ధి చేసిన దోమతెరల వినియోగాన్ని ప్రోత్సహిస్తారు. స్వచ్ఛ భారత్ మిషన్‌తో కలిసి పరిసరాల పరిశుభ్రత, దోమల పెరుగుదల కేంద్రాల నిర్మూలన చర్యలు చేపడతారు. ప్రత్యేక నిఘా: గిరిజన, అటవీ ప్రాంతాలు, వలస కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, పరిశ్రమలు, మరియు పట్టణ శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు.మలేరియా రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల నివారణకు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శివయ్య, శివరాజు, వాసుదేవ రెడ్డి, ఏఎన్ఎంలు గుర్రమ్మ, లక్ష్మీ దేవి మరియు ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలి

## -గూడూరు నగర మండల బిజెపి అధ్యక్షులు దయాకర్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలను నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతం చేయాలని గూడూరు నగర మండల బిజెపి అధ్యక్షులు కే దయాకర్ సూచించారు. పార్టీ ఆదేశాల మేరకు జూన్ నెలలో చేయాల్సిన పార్టీ కార్యక్రమాలపై కార్యాలయంలో నగర మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ప్రతినెల ఒకటవ తేదీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఈనెల 5వ తేదీన ఇందిరానగర్ లో అమ్మ పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడానికి అందరూ తప్ప సరిగా రావాలని.ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం, బి ఎల్ ఓ 2 బూత్ లెవల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. మన ఊరు మన జెండా కార్యక్రమంలో అర్బన్ మండలంలో 25 జండాలను అన్ని వార్డుల్లో ప్రజా సమూహము ఉండే చోట జెండా రచ్చ ఏర్పాటుచేసి, జెండాను ఎగరవేయాలని, శక్తి కేంద్ర లలో, మండల కమిటీ సభ్యుల ఇళ్ల పైన, అదేవిధంగా భూత అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు కార్యకర్తలు గృహములపైన అర్బన్ మండలంలో సుమారు 100జెండాలు ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, మండల ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, గుంజి శ్రీనివాసరావు, జీవీ నాయుడు, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేమా బాలామణి,దాసరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు... పర్చూరు బాలకృష్ణ గౌడ్. ఎం రవీంద్రబాబు, ఓబీసీ అధ్యక్షులు.. కటకాల సురేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు.. దట్టం మధుసూదన్, ఇంద్ర వర్ధన్, కార్యకర్తలు.. ఎస్కే అక్బర్, ప్రసాద్, ఎస్ వాసనాయుడు, చంద్రరాజు,పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో 63 పిటిషన్ల స్వీకరణ

**ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదు**

**: జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 63 పిటిషన్లను అధికారులు స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను అధికారులు పరిశీలించి, సంబంధిత శాఖలకు పంపించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విని, సమస్యల స్వభావాన్ని అర్థం చేసుకుని త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడం, వారి సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం చూపడమే పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అందిన ప్రతి పిటిషన్‌ను ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోహరచారి (శాంతిభద్రతలు), శ్రీనివాసులు (క్రైమ్స్), ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రహదారి - వెంటనే మరమ్మతులు చేపట్టాలన్న ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఆలత్తూరు బస్‌స్టాప్ సమీపంలో ఇటీవల పాడైన బీటీ రహదారిని మరమ్మతుల పేరుతో తవ్వి వదిలేయడంతో రహదారి ప్రమాదకరంగా మారింది. కాంట్రాక్టర్ ఎక్స్కవేటర్ సహాయంతో రోడ్డును లోతుగా తవ్వించినప్పటికీ, అనంతరం కంకర వేసి రహదారిని సరిచేసే పనులు చేపట్టకపోవడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల కారణంగా ప్రతిరోజూ ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం మరింత పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆలత్తూరు బస్‌స్టాప్ వద్ద రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా ఇప్పటికే పలువురు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ తక్షణమే స్పందించి కంకర వేసి రహదారిని సమతలీకరించి మరమ్మతు పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవర్ణపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి: చంద్రగిరి




చంద్రగిరి నియోజకవర్గం బి ఎల్ ఏ లతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ విజయానందరెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశంలో తిరుపతి--చిత్తూరు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీలు, డ్రాఫ్ట్ జాబితా పరిశీలన, క్లెయిమ్స్ , అభ్యంతరాల ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. ప్రతి నిజమైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బి ఎల్ ఏ లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు లో-ఓల్టేజీ సమస్యకు పరిష్కారం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన బంగారమ్మ కాలనీలో లో-ఓల్టేజీ సమస్యను ఎట్టకేలకు విద్యుత్ శాఖాధికారులు సోమవారం పరిష్కరించారు. విద్యుత్ తీగలు లాగి ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్ సరఫరా చేశారు. గత రెండేళ్లుగా బంగారమ్మ కాలనీలోని వంద కుటుంబాల వారు లో-ఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ శాఖాధికారులు రాజకీయ ఒత్తిళ్ల సాకుతో ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ తీగల ఏర్పాటు పనులను మధ్యలోనే ఆపేశారు. దీంతో కాలనీ వాసులు సమస్యను ఇటీవల సీపీఎం శ్రీకాళహస్తి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. సీపీఎం పోరాటం ద్వారా ఎట్టకేలకు అధికారులు దిగొచ్చి సమస్యను పరిష్కరించారు. దీర్ఘకాలికంగా ఉన్న లో-ఓల్టేజీ సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్పీడీసీఎల్ ఏడీ సుధాకర్, ఏఈ బాలాజీ పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి : కలెక్టర్ డీకే బాలాజి

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం అధికారుల బాధ్యత**

**జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి**

**మచిలీపట్నం 'మీకోసం' వేదికలో బాధితుల నుంచి వినతుల స్వీకరణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. ప్రజల నుంచి అందే ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సకాలంలో న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు.సోమవారం ఉదయం మచిలీపట్నంలోని కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ నారాయణ బందెల, డీఎస్పీ జి. శ్రీనివాసరావు కూడా పాల్గొని బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు!సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎంతో నమ్మకంతో జిల్లా యంత్రాంగం వద్దకు వస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.తక్షణ చర్యలు: అర్జీలను బాధ్యతాయుతంగా పరిశీలించి, సమస్య తీవ్రతను బట్టి తక్షణ చర్యలు చేపట్టాలి.

నిరంతర పర్యవేక్షణ: పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేదా జాప్యం జరగకుండా సంబంధిత శాఖల



అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి.పారదర్శకత: ఒకవేళ సాంకేతిక లేదా చట్టపరమైన కారణాల వల్ల ఏదైనా సమస్య పరిష్కారం కాకపోతే, ఆ విష యాన్ని అర్జీదారులకు స్పష్టం గా వివరించి పారదర్శకత పాటించాలి.కలెక్టరేట్‌లో వెల్లువెత్తిన ప్రజా వేదనలు – తక్షణమే స్పందించిన కలెక్టర్ 'మీకోసం' వేదికకు వచ్చిన పలువురు బాధితుల కష్టాలను కలెక్టర్ డీకే బాలాజి మానవతా దృక్పథంతో ఆలకించి, అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఆడపిల్లలకు ఆధార్ కార్డుల మంజూరుకు ఆదేశం:మచిలీపట్నం నగరంలోని 50వ డివిజన్‌కు చెందిన టీ. నాంచారమ్మ అనే మహిళ తనకు నలుగురు ఆడ పిల్లలు ఉన్నారని, వారికి పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల చదువులకు, సంక్షేమ పథకాలకు ఇబ్బంది అవుతోందని కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందిస్తూ... ఆ పిల్లలకు వెంటనే ఆధార్ కార్డులు



మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటిని ఆదేశించారు.

కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి:

గుడివాడ మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన బుడుమూరి శ్రీదేవి తన అర్జీ ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడి వైద్య ఖర్చులు భరించలేక భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, ప్రస్తుతం కూతురికి కూడా ప్రమాదవశాత్తు కన్ను పోయిందని కలెక్టర్‌కు వివరించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంతో పాటు, తనకు ఒంటరి మహిళ పింఛను, ఇళ్ల స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకున్నారు.అంగవైకల్య బాధితు డికి అండగా...గుడివాడ మండలం మోటూరు గ్రామానికి చెందిన జి. మరియమ్మ తన కొడుకు గోగులమూడి విజయ్ కుమార్ 90 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్నాడని, ప్రస్తుతం వస్తున్న 6 వేల పింఛన్‌కు బదులుగా అర్హత మేరకు రూ.15 వేల పింఛన్ మంజూరు చేయాలని, అలాగే వీల్ చైర్ ఇప్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ వెంటనే డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ యుగంధర్‌ను పిలిపించి, నిబంధనల ప్రకారం అతనికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారుల సమక్షం ఈ కార్యక్ర మంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ లోకేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారిణి జే. జ్యోతి, మత్స్య శాఖ అధికారి అయ్య నాగరాజా, ఎల్‌డీఎం రవీంద్రా రెడ్డి, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి జి. రమేష్, డీఎస్ఓ జి. మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డ్వామా పీడీ ఎన్. శివప్రసాద్ యాదవ్, హౌసింగ్ పీడీ వెంకట్రావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎల్నినో ముప్పు నుండి రైతును కాపాడండి

**కలెక్టర్ డి.కె.బాలాజీకి బిజెపి 'జనతా వారధి' వినతిపత్రం**

**పంట ప్రణాళికలో జాగ్రత్త – నీటి నిర్వహణలో ముందుచూపు అవసరం**

**ప్రెస్ బ్రీఫింగ్‌లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రేణుక ముళ్ళపూడి, జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో కృష్ణా జిల్లా రైతాంగాన్ని ఆదుకునేందుకు, నీటి నిర్వహణపై తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ని కోరింది. బిజెపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జనతా వారధి' కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ నేతృత్వంలోని బృందం సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రేణుక ముళ్ళపూడి, జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ మాట్లాడారు.

ఎల్నినో ప్రభావం వల్ల ఒకవైపు వర్షా భావం, మరోవైపు అకాల భారీ వర్షాలు వచ్చే ముప్పు ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న తరుణంలో ప్రభుత్వం, అధికారులు ముందస్తుగా మేల్కోవాలని వారు డిమాండ్ చేశారు.'జనతా వారధి' క్షేత్రస్థాయి పరిశీలన – ముఖ్య డిమాండ్లుఎల్నినో సవాళ్లను అవకాశాలుగా మార్చు కుం దాం – రైతు రక్షణ, నీటి భద్రతకు సమగ్ర కార్యాచరణ అవసరం— బిజెపి జనతా వారధి పిలుపుబిజె పి 'జనతా వారధి' క్షేత్రస్థాయి పర్యటనల్లో రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, నిపుణుల సూచనల మేర కు జిల్లా యంత్రాంగానికి పలు కీలక డిమాండ్లను సమర్పించారుఏకీకృత మార్గదర్శకాలు: ఎల్నినో ప్ర భావంపై రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు స్పష్టమైన, ఏకీకృత మార్గదర్శకాలను వెంటనే విడుద ల చేయాలి.అధికారులకు శిక్షణ జిల్లా, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి క్షేత్రస్థాయికి పంపాలి.రైతుల్లో అవగాహన: పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు పద్ధతులపై రైతు భరోసా కేంద్రాలు, కృషి విజ్ఞాన కేం ద్రాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలి.నీటి వనరుల పునరుద్ధరణ: జిల్లాలో చెరువులు, కాలు వ లు, వాగుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి, వర్షపు నీటిని నిల్వ చేసేందుకు సిద్ధం చేయాలి.

# మెగా డీఎస్సీ అక్రమాలపై వైఎస్ఆర్సిపి సమరభేరి

**మచిలీపట్నంలో భారీ నిరసన ర్యాలీ.. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

**నిరుద్యోగుల గొంతు నొక్కుతున్న కూటమి ప్రభుత్వం పేర్ని కిట్టు**




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన మెగా డీఎస్సీ (DSC) ప్రక్రియలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మచిలీపట్నంలో నిరసన జ్వాలలు మి న్నం టాయి. నిరుద్యోగ యువత, విద్యార్థుల పోరాటానికి మద్ద తుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రే ణులు సోమవారం పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశాయి. మెగా డీఎస్సీ అక్షమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు హోరెత్తిన ర్యాలీస్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్న ర్యాలీ సాగింది. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో మచిలీపట్నం పురవీధులు హోరెత్తాయి. అనంతరం కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీని కలిసి అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు."ఎన్నికల హామీలను తుంగలో తొక్కి, మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను, విద్యార్థులను కూటమి ప్రభుత్వం ఘోరంగా మోసం చేస్తోంది. తక్షణమే అభ్యర్థుల డిమాండ్లను పరిష్కరించి వారందరికీ న్యాయం చేయాలి. పేర్ని కిట్టు, వైఎస్ఆర్సీపీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్యువత భవిష్యత్తుతో ఆటలాడొద్దు వైసీపీ నేతల హెచ్చరికఈ సందర్భంగా మచిలీపట్నం వైసీపీ ఇన్‌చార్జ్ పేర్ని కిట్టు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మెరుగుమాల కాళీ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిరుద్యోగులను నమ్మించి, ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడం దుర్మార్గమన్నారు. మెగా డీఎస్సీలో జరిగిన లోపాలను సరిదిద్ది, అర్హులైన అభ్యర్థులందరికీ న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన పోరాడుతుందని వారు హెచ్చ రిం చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, లంకె వెంకటేశ్వరరావు,సిలర్ దాదా, చిటికినేటి నాగేశ్వరరావు మట్ట నాంచారయ్య, మేకల సుబ్బన్న, మెరుగుమాల కాళీ,గాడెల్లి డేవిడ్ సామ్యూల్,అచ్చేభా,వన్నెం రెడ్డి రామకృష్ణ, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు యూత్ విభాగం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి సప్లిమెంటరీ, ఓపెన్ ఇంటర్ పరీక్షలు

**పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు, అలాగే ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (APOSS) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు అత్యంత సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి.షెడ్యూల్ ప్రకా రం.. పదో తరగతి విద్యార్థులకు బయోలాజికల్ సైన్స్ (జీవ శాస్త్రం) పరీక్ష జరగగా, ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు జీవ శాస్త్రము (314), వాణిజ్య/వ్యాపార శాస్త్రము (319), గృహవిజ్ఞాన శాస్త్రము (321) పరీక్షలు జరిగాయి.కేంద్రాల పరిశీలనపరీక్షల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) యు.వి. సుబ్బారావు మచిలీపట్నం పట్టణ పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పట్టణంలోని నిర్మల హై స్కూల్, ఎం.పి.ఎల్. హై స్కూల్ పార్క్, మరియు బాలాజీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ సి సప్లిమెంటరీ, ఏపీఓఎస్ఎస్ ఇంటర్మీడియట్ కేంద్రాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని కేంద్రాల్లోనూ పరీక్షలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించబడుతున్నాయని స్పష్టం చేశారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు.

# సమగ్ర సమాచారంతో అర్జీలను పరిష్కరించాలి..

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సమగ్ర సమాచారంతో, ఆర్జీదారుడి సంతృప్తే ల క్ష్యంగా స్పష్టతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను అదే శించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పీజీఆరఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర సమాచారంతో నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిబంధనలను పాటిస్తూ ఆర్జీదారుడు సంతృప్తే లక్ష్యంగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పునరావృతమయ్యే అర్జీలకు సంబంధిత జిల్లా స్థాయి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీకి సంబంధించి సమస్యలను క్షుణ్నంగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కారం చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు లోపు అర్జీలను పరిష్కరించాల్సిందేనని, పరిష్కారం సంబంధిత అధికారులు పరిధిలో ఉండి కూడా పెండింగ్ ఉంటే చర్యలు తప్పవన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సి ఉందన్నారు. సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, వారి ఆకాంక్షను నెరవేర్చినప్పుడే అధికారుల పనితీరుకు అద్దంపట్టినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

**కృష్ణాజిల్లా సి పి డి సి ఎల్ ఎస్ ఇ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన హరిబాబు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని వారి చాంబర్లో కలిసి మొక్కను అందజేశారు**



# ఆత్మీయ పలకరింపు ఆర్థిక భరోసా లతో ఆనందహేళ..

**తొలిపొద్దులోనే లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పంపిణీ..**

**జిల్లాలో 2,25,887 మంది లబ్ధిదారులకు రూ. 99 కోట్ల పంపిణీ..**

**సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. డా.లక్ష్మీశ.**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సామాజిక ఆర్థిక భద్రత, జిల్లా కలెక్టర్ ఆత్మీయ పలకరింపులతో లబ్దిదారుల కళ్లలో ఆనందాన్ని నింపాయి. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి నెలా ఒకటో తేదీనే అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదా రుల జీవితాల్లో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయి. సామాజిక భద్రత పెన్షన్ల పంపి ణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తెల్లవారుజా మున జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సిబ్బం దితో కలసి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ 2 పరిధిలోని మారుతీనగర్ 26వ స్వర్ణ వార్డులో లబ్దిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. గుడిసేవ సుబ్బారావు, వసం తాల శ్రీనివాసరావు, బత్తుల కృష్ణారావు లకు వృద్ధాప్య పెన్షన్లు, కోమటి నాగమణికి వితంతు పెన్షన్, బి. బాల మణికంఠ సాయి శ్రీనివాసుకు విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొంత సమయం వారితో గడిపి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మనరాష్ట్ర దేశానికే ఆద ర్శంగా నిలుస్తోందని అన్నారు. సామాజిక భద్ర తా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, డప్పుకళాకారులు మత్స్య కారులు, ట్రాన్స్‌జెండర్లతో పాటు నిరుపే ద కుటుంబాలకు ఆర్థిక అండగా కల్పిం చడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ వేకువ జామునే స్వర్ణ వార్డు సిబ్బంది లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి తలుపు తట్టి మరి పెన్షన్లు అందించడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు.జిల్లాలో మొ త్తం 2,25, 88 7 మంది లబ్ధిదారులకు 99 కోట్లు 1 లక్ష 45 వేల 500 రూపాయల పెన్షన్ల రూపంలో పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు పరిధిలో ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం వల్ల లబ్ధిదారులు సౌకర్యవంతమైన సేవలు పొందు తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేస్తున్నారని ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే పెన్షన్ మొత్తాన్ని అందించినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏపీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు, వీఎంసి జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# అన్నవరం-బాపట్ల కోస్టల్ రైల్వే కారిడార్ ఏర్పాటుకు సహకరించండి

- తుని 'ప్రజా వేదిక'లో ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్
- జిల్లా అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి





ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ జిల్లా పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి కీలకమైన అన్నవరం-బాపట్ల కోస్టల్ రైల్వే కారిడార్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తుని మండలం, చామవరం గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హెలిపాడ్ వద్ద ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. అనంతరం చామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కాకినాడ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ), స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలకు వంద శాతం నిధులు రెండు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కాకినాడలో తొలి స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(సిడ్బీ) శాఖ ఏర్పాటు, ఆయుర్వేద మెడికల్ కళాశాల మంజూరు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణకు నిధుల సాధన, రావికంపాడు వద్ద నూతన రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి అనుమతులు, అలాగే కాకినాడ నుంచి పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్ల స్థానంలో రెగ్యులర్ రైళ్ల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్న కాకినాడ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం మరింత సహకారం అందించి కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యంగా కాకినాడ జీజీహెచ్ లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు, కొత్త ఆసుపత్రులు మరియు ట్రామా కేర్ సెంటర్ల స్థాపన, పెదమల్లాపురం కేంద్రంగా నూతన ఐటీడీఏ ఏర్పాటు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా కేంద్రాలు, యూత్ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి జిల్లా అభివృద్ధికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

వాడపల్లి భక్తుల సౌకర్యార్థం

# కెనరా బ్యాంకు సీఎస్ఆర్ నిధులతో రూ.32లక్షలతో బస్సు బహూకరణ

- బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- ఆలయం వద్ద రూ.91.45 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే.
- వాడపల్లి అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదన్న ఎమ్మెల్యే.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమల వాడపల్లి మరో తిరుమలగా భాసిల్లుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత బస్సు కల్పించాలని దేవస్థానం భావించడం, కెనరా బ్యాంకు వారు ముందుకు వచ్చి సీఎస్ఆర్ నిధులతో రూ.32లక్షలతో బస్సును బహుకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోమవారం కెనరా బ్యాంకు, రావులపాలెం శాఖ వారు ఆలయానికి బహూకరించిన రూ.32.00 లక్షల విలువ గల బస్సును ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు, డిప్యూటీ కమిషనర్ సూర్య చక్రధర్ రావు తో కలిసి దేవస్థానం అభివృద్ధి విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భక్తుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారన్నారు. హెటిరో డ్రగ్స్ వారు రూ.70 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మరొకరు మినరల్ వాటర్ ప్లాంట్ సమకూర్చడం జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్, భారతీయ విద్యా భవన్ వారు రూ.1.50 కోట్లతో అన్నదాన భవనానికి కావలసిన సెంట్రలైజ్డ్ కిచెన్, టేబుల్స్ మొదలైనవి సమకూర్చడం జరుగుతుందన్నారు. వాడపల్లి అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. శ్రీనివాసం - 1 పనులు చేపట్టామన్నారు. శ్రీనివాసం -2 నిర్మాణానికై టీటీడీ నిధుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సైతం తాను తీసుకెళ్లడం జరిగిందన్నారు. వారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. రూ.4.85 లక్షలతో కేశఖండనశాల ముందు భాగంలో నిర్మించిన తాత్కాలిక షెడ్డు, రూ.10 లక్షలతో తాత్కాలిక అన్నదానం షెడ్ వద్ద క్యూ-లైన్ల కోసం ఏర్పాటు చేసిన జీ.ఐ ఫ్రేమ్లు ప్రారంభించారు. అర్చక క్వార్టర్స్ దగ్గర టాయిలెట్ బ్లాక్ వెనుక వైపు రూ.4.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్, రూ.10లక్షలతో అర్చక క్వార్టర్స్ వెనుక భాగంలో సిబ్బంది ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడానికి జీ ఐ షెడ్డును ప్రారంభించారు. రూ.10 లక్షలతో రూ.50 క్యూ-లైన్ లో ఏర్పాటు చేసిన జిఐ ఫ్రేములను, సర్వే నెం.7/1 ఏ లో షాప్స్ కొరకు రూ.9.80 లక్షలతో నిర్మించిన జీ ఐ షెడ్లను ప్రారంభించారు.



# సంక్షేమ పాలనకు నిదర్శనం ఎన్టీఆర్ భరోసా..

- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు
- రెండేళ్ల పాలనను ప్రజలకు చేరువ చేస్తామని వెల్లడి





ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కో ఆర్డినేటర్ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు పాల్గొన్నారు. 1వ డివిజన్‌లో క్లస్టర్ కన్వీనర్, మాజీ కార్పొరేటర్ పేరాబత్తుల లోవబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్, శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం స్వామినగర్‌లో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలగ లోవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు గౌరవప్రదమైన జీవితం గడపాలనే లక్ష్యంతో ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలైన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కరపత్రాలను ముద్రించి ప్రతి ఇంటికీ చేరవేస్తామని వెల్లడించారు. యువనేత, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు విశేష మద్దతు అందిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పింఛన్ సొమ్మును కుటుంబ అవసరాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మేకా లక్ష్మణ రావు, పెంకె శ్రీనివాస బాబా, వాసిరెడ్డి ఏసు దాసు, చప్పిడి వెంకటేశ్వరరావు, కొమిరిశెట్టి నరసింగ రావు, గ్రామ కమిటీ సభ్యులు, స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు సిబ్బంది, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ర్యాలి దేవస్థాన ఈవో వెంకట రమణమూర్తికి ఘన సన్మానం




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ర్యాలి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానం, శ్రీ గోపాల స్వామి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారిగా సేవలందించిన భాగవతుల వెంకట రమణమూర్తి పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించడం, ఆలయ పరిపాలనలో సమర్థవంతమైన నిర్వహణ ద్వారా విశేష సేవలందించిన ఆయనను పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పాల్గొన్న అధికారులు, ఆలయ చైర్మన్లు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, గ్రామ పెద్దలు వెంకట రమణమూర్తి సేవలను ప్రశంసిస్తూ సన్మానించారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో దారపురెడ్డి సురేష్ బాబు, శ్రీ మందేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. రాధాకృష్ణ, పి.వి.వి.ఎస్. కామేశ్వరరావు, ఎం.ఎస్.ఆర్. కృష్ణ తదితర కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు. అలాగే గ్రూపు దేవాలయాల చైర్మన్లు మెర్ల నాగేశ్వరరావు, బండెల సత్తిపండు, వరదా శేషావతారం, నామాల శ్రీనివాసు, మద్దింశెట్టి ఆదినారాయణ, నల్లం వెంకట రమణమూర్తి, బండారు పెద వెర్రియ్యతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, ఆసాదులు, వేదపండితులు, సిబ్బంది, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై పదవీ విరమణ పొందిన అధికారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లో వోల్టేజ్ సమస్యకు ముగింపు - గ్రామస్థుల హర్షం

ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక



మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో నెలకొన్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు సోమవారం నాడు పరిష్కారం లభించింది. విద్యుత్తు లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల సమస్యను గుర్తించిన ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళటమే సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావుకు , మండల విద్యుత్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము , మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు , ఉపసర్పంచ్ నరసింహారావు , తెలుగుదేశం నాయకులు చుండ్రు రాజా , ముక్కెర భద్రరావు , ఎస్కె రఫీ , దారోగా రామారావు , మల్లెల లక్ష్మణ రావు , గొడుగు హరినాథ్ , గొల్లపల్లి నారాయణ , కాసర్ల మల్లేశ్వరరావు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుస్తకాలతో స్నేహం.. విజ్ఞానంతో ప్రయాణం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొంటున్నారు. పుస్తక పఠనం, వార్తాపత్రికల అధ్యయనం, నీతి కథలు, జనరల్ నాలెడ్జ్ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో విజ్ఞానం, సృజనాత్మకత, నైతిక విలువలను పెంపొందిస్తున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఆనందంతో నేర్చుకుంటున్నారని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు.

## ప్రజా సమస్యలపై వేగంగా స్పందించండి

-మాజీ మంత్రి దాడిశెట్టి రాజా..



ప్రజాభూమి ప్రతినిధి-తుని

తుని మండలం కె.ఓ. మల్లవరం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ, రాబోయే గ్రామ స్థాయి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలంతా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలపడేలా గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరంతరం వారితో మమేకం కావాలని కోరారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలపై కార్యకర్తలు తక్షణమే స్పందించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని దాడిశెట్టి రాజా దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక వైసిపి నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చామవరంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి-తుని

జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం చామవరం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు ఆత్మీయంగా తారసపడి, చేతులు కలిపి ఘన స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమంలో తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు (మీరా) యనమల దివ్య, కాకినాడ పార్లమెంట్ సభ్యులు (వీరా) తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజాప్రతినిధులను, అధికా రులను చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు సాగారు. హెలిప్యాడ్ వద్ద స్వాగత కార్యక్రమం ముగిసిన అనంతరం, ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక' కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. సీఎం పర్యటనను పురస్కరించుకుని చామవరంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన ముఖ్య నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## తునిలో చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి - తుని

పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాకినాడ జిల్లా, తుని మండలం చామవరానికి సోమవారం ఉదయం హెలికాప్టర్ లో చేరుకున్నారు. చామవరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఆయనకు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పి.నారాయణ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్; జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్; డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పెద్దాపురం, తుని నియోజకవర్గ ఎమ్మెల్యేలు చినరాజప్ప, యనమల దివ్య, సీఎం పర్యటన కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్; కౌడా చైర్మన్ తలాటం నాగ వెంకట సత్యనారాయణ, మాజీ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు, చిక్కాల రామచంద్రరావు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఇతర ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. ఏలూరు జోన్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్, డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ ఎస్వీవీ సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల ఇంటి వద్దకే భరోసా

-ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు రాజ్యసభ సభ్యులు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు సానా సతీష్ బాబు సోమవారం పెన్షన్లు పంపిణీ చేశా రు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కాకినాడ నగరపాలక సంస్థ 1వ డివిజన్ రమణయ్య పేటలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పారదర్శకంగా అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ, పేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేయడం వల్ల లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పేరాపత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, మేకా లక్ష్మణ్ మూర్తి, వి వై దాసు, మాజీ కార్పొరేటర్ లోవబాబు, టిపిఆర్ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పింఛన్ - లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక



మండలం పరిధిలోని గన్నవరం గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఏటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే పింఛన్ ప్రతి అర్హుడికి సకాలంలో అందేలా చూడటం మా బాధ్యతని , ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా టీడీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి





మంగళవారం 2, జూన్ 2026


## తాటికల్లు రుచి చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

-కల్లు గీత కార్మికుడు నివాసాన్ని సందర్శించి పెన్షన్ పంపిణీ





**ప్రజాభూమి ప్రతినిధి-తుని**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరం గ్రామంలో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక కల్లుగీత కార్మికుడు సింహాచలం నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారుడైన సింహాచలానికి ముఖ్యమంత్రి స్వయంగా రూ. 4,000 పింఛను సొమ్మును అందజేశారు. అనంతరం సింహాచలం కుటుంబంతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు. సింహాచలం మనవడిని అప్యాయంగా ముద్దాడారు. సింహాచలం కుటుంబ యోగక్షేమాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అలాగే కల్లుగీత వృత్తిలో ఉండే కష్ట నష్టాలను సీఎం ఆరా తీశారు. ఈ మేరకు కల్లుగీత విధానాన్ని సింహాచలం ముఖ్యమంత్రికి వివరించారు. తాను ప్రస్తుతం 6 తాటి చెట్ల నుండి కల్లు గీస్తున్నానని సింహాచలం చెప్పారు. సింహాచలం మేనల్లుడు ముసలయ్య తాటి చెట్టు ఎక్కి కల్లు తీశారు. ఈ కల్లు గీత విధానాన్ని సీఎం పరిశీలించారు. తాటి చెట్టుపై నుంచి ముసలయ్య తెచ్చిన తాజా కల్లును ముఖ్యమంత్రి రుచి చూశారు.

## ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

-నెక్కలం-గొల్లగూడెం రహదారిపై ట్రాఫిక్ డ్రమ్ముల ఏర్పాటు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల భద్రతను పెంపొందించే లక్ష్యంతో ఆగిరిపల్లి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్ ఆధ్వర్యంలో నెక్కలం--గొల్లగూడెం ప్రాంతంలోని కుశలవ కంపెనీ సమీపంలో ప్రమాదకర మలుపులు, రద్దీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ ట్రాఫిక్ డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని వాహనదారులకు ముందస్తు హెచ్చరికగా ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణకు రహదారి భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఆయన, వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో డిప్పర్ లైట్లను వినియోగించి ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. పోలీస్ శాఖ చేపడుతున్న రహదారి భద్రత చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ శుభశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## పేదల ముఖాల్లో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు మండలం పోనసానిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల పెంపు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని, దేశంలో అత్యధిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. జిల్లాలో 2,55,816 మంది లబ్ధిదారులకు జూన్ నెలకు రూ. 113.29 కోట్ల పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

## డెంగ్యూ నియంత్రణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా "ఇప్పుడు సాధించగలం - ఇప్పుడు మనం తప్పక సాధించాలి" అనే నినాదంతో ఆత్రేయపురం మండలంలోని ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జూన్ 1 నుంచి జూన్ 30 వరకు నిర్వహించనున్న డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా ప్రతి గ్రామం లో ర్యాలీలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా "చెక్ - క్లీన్ - కవర్" కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమల పెరుగుదలను అరికట్టడం, నీటి నిల్వ పాత్రలను మూతపెట్టడం వంటి జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని వైద్య అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి. సౌమ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి. అరుణకుమారి, రావులపాలెం మలేరియా సబ్ యూనిట్ అధికారి చిటికెన వెంకటేశ్వరరావు, ఉబలంక వైద్యాధికారిణి డాక్టర్ హసీనా, డాక్టర్ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్, సీహెచ్ఓలు, రావులపాలెం మలేరియా సబ్ యూనిట్ వైద్య సహాయకులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. డెంగ్యూ నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని వైద్యాధికారులు సూచించారు.

# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### గుమ్మిలేరులో ఎంపీ హరీష్ మాధుర్ తో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు పేర్కొన్నారు. సోమవారం ఆలమూరు మండలం గుమ్మిలేరులో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వారిరువురు కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు. కొత్తపేట నియోజకవర్గం లోనే 41,656 మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ. 18.30 కోట్ల రూపాయలు (18,30,88000) పంపిణీ జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీతో పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు.

**జొన్నాడ ఫ్లైఓవర్ కాంట్రాక్టు రద్దు చేయాలని కోరాం**

జొన్నాడ ఫ్లైఓవర్ పనులు ఆలస్యం కావడం తీవ్ర బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. పనుల జాప్యంపై అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ జొన్నాడ ఫ్లైఓవర్ పనుల గురించి ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, జాతీయ రహదారి ఉన్నతాధికారుల తో మాట్లాడటం జరిగిందన్నారు. జొన్నాడ ఫ్లైఓవర్ కాంట్రాక్ట్ పనులను రద్దుచేసి, కొత్త టెండర్లు పిలిచి పనులు అప్పగించాలని కోరామన్నారు. ఈ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వానికి పంపండం జరిగిందన్నారు. తక్షణమే సర్వీస్ రోడ్లను మంజూరు చేసి, వెంటనే నిర్మించాల్సిందిగా కోరామన్నారు. త్వరలోనే ఈ పనులన్నీ ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. రావులపా లెంలో ఆక్రమణల తొలగింపు తర్వాత సర్వీస్ రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేయాలని కోరామన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి-అంబాజీపేట**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం, గంగలకుర్రు గ్రామంలో "ఉపాధి హామీ కార్మికులకి" డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఐ.జి.పి. ఆకే రవి కృష్ణ, మహేశ్వరరాజు, ఎస్. పి. ఈగల్ నగేష్ బాబు, ఆదేశాల మేరకు అంబాజీపేట మండలం గంగలకుర్రు గ్రామం నందు ఉపాధి హామీ కార్మికులకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం ఈగల్ సెల్, అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులకు ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, జాయింట్ ట్రైన్ ఆపరేషన్,మరియు ఈగల్ వర్క్స్ గురించి వివరించడం జరిగింది. డ్రగ్స్ దుర్వినియోగం గురించి మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై వచ్చే ప్రభావం, నేరచరిత్రపై పడే ప్రభావాలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎన్. డి. పి.ఎస్. చట్టం కింద కేసులలో ఇరుక్కుంటే ఎదురయ్యే పరిణామాలు మరియు శిక్షల గురించి స్పష్టంగా తెలియజేయడమైనది. మత్తు పదార్థాల వల్ల కుటుంబం మరియు సమాజంపై కలిగే ప్రతికూల ప్రభావం వివరించడమైనది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు చైతన్యం కల్పించడమైనది. గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా వారిని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారమివ్వమని, వారి వివరములను గోప్యంగా ఉంచబడినవి తెలపడమైనది. ఎన్ డి పి ఎస్ చట్టాలను గూర్చి వివరిస్తూ, వాటిలో చిక్కుకున్నట్లయితే వారి జీవితం ఎలా నాశనమవుతుందో తెల్పడమైనది. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని కోరడమైనది.

కార్మికులకు సైబర్ క్రైమ్ ను గురించి కూడా అవగాహన కల్పించడమైనది ,చివర్లో కార్మికులతో ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించడమైనది. ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ వారు మరియు ఉపాధి హామీ కార్మికులు పాల్గొనడమైనది.

# 2019 నుంచి పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్



**ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు**

2019 సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేసి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి పర్యటనకు వచ్చిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లతా కుమారి ని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు . ఈ సందర్భంగా ఎర్రం సాయికిరణ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నమోదు చేసుకున్న వేలాదిమంది కార్మికులకు 2019 నుండి సంక్షేమ పథకాలకు సంబంధించిన వివిధ క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. అర్హులైన కార్మికులు దరఖాస్తులు సమర్పించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారికి రావాల్సిన సంక్షేమ నిధులు అందకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం 2026 ఏప్రిల్ ఒకటి నుంచి వచ్చే దరఖాస్తులను మాత్రమే అమలు చేస్తామని చెబుతూ గతంలో పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ పై స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న కార్మికులకు రావలసిన ప్రయోజనాలను నిలిపివేయడం సరైన విధానం కాదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధుల కార్మికుల హక్కని వాటిని సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు కార్మికుల పేరుతో సేకరించి నిధులను వారికి అందించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు .అదే విధంగా ప్రస్తుతం కార్మికులు నమోదు రెన్యువల్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు సంక్షేమ పథకాల అమలులో జాప్యం ప్రమాదాలకు గురైన కార్మికులకు తక్షణ సహాయం అందించడం కార్మికుల భద్రతా చర్యలు ఇతర సంక్షేమ అంశాలపై కూడా ఏఎల్ఓ దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐటియు కోకన్వీనర్ షేక్ వలీ పాషా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సలీం పాషా, సుందరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తోట సత్యనారాయణ, నాయకులు రాంబాబు బాలుషా హరిబాబు రమేష్ బాబా తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు భరోసా- ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లే

- ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చినబాబు
- ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రాష్ట్రంలోని పేద ప్రజలను ఆదుకునేందుకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఓ వరమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు అన్నారు. సోమవారం మండలంలోని కమ్మపల్లి ఏ ఏ డబ్ల్యు, సి రామాపురం పంచాయతీ, లోకమతాపురం గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీఖున ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను సచివాలయ సిబ్బంది సక్రమంగా అందజేస్తున్నారా...? లేదా...? అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ద్వారా తమకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల నగదును రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద ప్రజలకు అందించి ఆదుకుంటున్నారని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పులిరాం సింగ్, డిప్యూటీ ఎంపీడీవో ( స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ) అధికారిణి తేజోవతి, టిడిపి నాయకులు కే నరసింహారెడ్డి, పాలడుగు సురేష్ నాయుడు, మధు నాయుడు, రామ్మోహన్ నాయుడు, కె కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు , ఝూన్సీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### నియోజకవర్గంలో పలు సమస్యలు కలెక్టర్ వివరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

దెందులూరు నియోజకవర్గంలో పలు సమస్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దృష్టికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీసుకువచ్చారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ని కలిసి నియోజకవర్గంలో ఖరీఫ్ లో రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్యలు, ఇతర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా సదరు సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేశారు.

# ప్రొఫెసర్ నాగేశ్వరరావు వ్యాఖ్యలు బాధాకరం

### పవన్ కళ్యాణ్‌పై తప్పుడు ప్రచారాలు తగవు: అతికారి క్రిష్ణ



**ప్రజా భూమి ప్రతినిధి-సిద్ధవటం**

ప్రముఖ మేధావి ప్రొఫెసర్ నాగేశ్వరరావు వంటి వ్యక్తులు కొంతమంది నీచ రాజకీయ నాయకుల ప్రలోభాలకు లోనై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ గారిపై తప్పుడు ప్రచారాలు చేయడం బాధాకరమని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ విమర్శించారు. ఆదివారం సిద్ధవటంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ప్రజా సేవ, పారదర్శకత, విలువల రాజకీయాలకు కట్టుబడి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ హితం కోసం పనిచేస్తున్న నాయకుడిపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన పవన్ కళ్యాణ్‌పై అసత్య ప్రచారాలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని అన్నారు. ఇటువంటి విమర్శలు పవన్ కళ్యాణ్ ప్రజాదరణను ఏమాత్రం తగ్గించలేవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయకృష్ణ, చేనేత వికాస రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, నియోజకవర్గ జనసేన నాయకుడు కొరముట్ల హరి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, అతికారి చిన్న వెంకటయ్య, మునిస్వామి, మాజీ సర్పంచ్ ఓబులయ్య, పసుపులేటి గంగయ్య, మైనారిటీ నాయకులు గౌస్ బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబీ, నాగరాజు తదితర కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.